కీర్తనలు

# హరిపూజ - ప్రభాత గీతాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

45వ పూజా పుష్పము

# శ్రీ ప్రభాత గీతాలు

## (హరి పూజ)

(తిరుప్పావై పాటలకు స్వేచ్ఛానువాదము)

సమర్పణము

చిన్నతనమందే మాతృహీనుడనైన నన్ను
లాలించి, పాలించి, ముద్దుజేసిన
ఒక వైష్ణవ భక్తురాలికి పుష్పాంజలులతో

దుర్గాప్రసాద్

# వినయ వాక్యము

మంగళ మహోజ్జ్వములును, మధురభక్తిప్రవాహములైన శ్రీలక్ష్మీదేవి యవతారమైన శ్రీగోదాదేవి పాడిన తిరుప్పావై గీతములు వైష్ణవ సాంప్రదాయానుయాయులకేగాక సర్వులకు బవిత్రములైనవి. ఈ గీతములు తమిళ భాషయందు గలవు.

విష్ణ్వాలయములలో నిత్యానుసంధానము జేయు నీ గీతములు ఎక్కు భాషలలో ననువదింపబడిపవి. ఆంధ్రభాషలో గూడ యెందరో మహానుభావులు తిరుప్పావై గీతములను గద్యపద్య గీతికా రూపములలో బ్రకటించిరి. విపులమైన వాఖ్యలను గూడ బ్రకటించిరి.

అట్టి గద్యపద్య గీతికా రూపములను బఠించి దాదాపు పది సంవత్సరముల క్రిందట, ఖండగతి యందు 'హరివాసి' యను నామమున తిరుప్పావై గీతములను స్వేచ్ఛానువాదమున బ్రకటించితిని. ఆ భక్తిగీతముల యందు తనివిదీరక ముత్యాలసరాలలో 'శ్రీ గోదాదేవి పాటలు' అను పేరుతో మరియొక పుస్తకమును ప్రచురించితిని.

ప్రస్తుతము పూర్వము నేను బ్రకటించిన 'హరిదాసి' గీతములనే దీనికొని 'ప్రభాత గీతములు' అను పేర చిన్న ఖండకావ్య రూపమున బ్రచురించుచున్నాను.

పూర్వము తిరుప్పావై పాటలను స్వేచ్ఛాను వాదముగా ప్రచురించిన 'హరిదాసి' పాటలను అటులనే యుంచి మఱి యాబది పాటలను మేలుకొలుపు పాటలను ఛాయా రూపములుగా గ్రహించి జేర్చితిని. మఱి ఐదు పాటలలో శ్రీ గోదాదేవిని చెలి స్తుతించుట ద్వారా శ్రీ గోదాదేవి పూర్వాపరములను వివరించుట జరిగినది. ఒక చిన్న కావ్య ఖండికగా భావించవచ్చును.

తిరుప్పావై గీతములందు ఐదవ గీతమునుండి పదునైదవ గీతము వఱకు బదునొకండు గీతములు శ్రీ గోదాదేవి చెలులను, విష్ణుపూజను

జేయుటకు ముందు జలకము లాడుటకుగాను రమ్మని మేలుకొలుపును. ఆ పదునొకండు పాటలకు దోడుగా అఱువది పాటలను ఛాయా గీతికలుగా గ్రహించి గ్రంథము తుదిని జేర్చితిని.

నాలుగు గీతములలో గోదాదేవిని చెలి స్తుతించును. ఆ నాలుగు గీతముల వలన శ్రీ గోదాదేవి పూర్వ చరిత్ర తెలియును.

ఐదవ గీతమున గోదాదేవి భావి చరిత్రను చెలి కల రూపమున గానము జేయును.

ఆ గీతమున శ్రీ గోదాదేవి శ్రీరంగమందు రంగనాథస్వామియందు అంతర్లీనమగుటను దెలుపును. వ్రత విధానమంతయును యథావిధిగా మూలమునే యనుసరించితిని.

శ్రీ గోదాదేవి చరితమును, తిరుప్పావై గీతముల ప్రాశస్త్యయితివృత్తమును నీ గ్రంథమున మొదట పాఠకులకు సులభముగా బోధపడుటకు గాను వచనరూపమున జేర్చితిని. అవి చదువుట వలన గ్రంథ స్వరూపము అర్థమగును.

పాడుకొనుటకు వీలుగా నిందుగల గీతములన్నియు ఖండగతిని గూర్చితిని. ఈ నా పాటలను అనంతమైన భక్తిభావమును, విపులార్థరస భావములు గలిగిన తిరుప్పావై క్షేమదుర భక్తిగీతములకు అనువాదముగా భావింపరాదు. కేవలము ఛాయాగీతికలుగా భావింపవలెను.

అమ్మ శ్రీ గోదాదేవి యందుగల భక్తి భావముచేతను తిరుప్పావై గీతములయందు పరమ ప్రీతి చేతను యీ గీతములను గూర్చితిని.

నే గూర్చిన యీ భక్తి గీతములను చదివి ఆనందించిన సహృదయులకు కృతజ్ఞుడను. సూచించిన తప్పొప్పులను సరిదిద్దుకొనగల వాడను.

# శ్రీ గోదాదేవి చరిత్రము

విల్లిపుత్తూరునందు విష్ణుచిత్తుడు (పెరియాళ్వారు) అను హరిభక్తుడు గలడు. ఆతడు తన పెరటిలో తులసీవనము పెంచుచుండెను. ప్రతి దినము తన పెరటిలోని తులసీదళములతోను, పూవులతోను దండలు గ్రుచ్చి ఆలయమూర్తియగు వటపత్ర శాయికి సమర్పించుచుండెడివాడు. స్వామి కోవెల నుండి తీర్థ ప్రసాదములు స్వీకరించి తిరిగి వచ్చుచుండెడి వాడు.

ఒకనాడు విష్ణుచిత్తుడు యథాప్రకారముగా స్వామికి మాల్యము లర్పించి తిరిగి వచ్చుసరికి తులసివనములో ఒక పసిపాప కనిపించెను. ఆతడా పాపకు 'గోదా'యని పేరిడి పెంచుకొనుచుండెను. గోదాదేవి యనగా నీళాదేవి యవతారమని భావము.

శ్రీ గోదాదేవి క్రమముగా పెరిగి పెద్దదగుచుండెను. ఆమె వయసుతో బాటు విష్ణుభక్తి గూడా వృద్ధియగుచుండెను. ఆమె విష్ణుదేవుని వరించి మనసున ప్రేమించుచుండెను. ఈమెకు 'ఆండాళ్' అనిగూడ పేరు గలదు.

శ్రీ గోదాదేవి ప్రతిరోజూ విష్ణుచిత్తుడు శ్రీ స్వామికి తీసికొనుపోవు మాల్యములను తాను ధరించి, సంతోషించి బావియందును, అద్దమునందును తన ప్రతిబింబము చూచుకొని యామాల్యమును యథాప్రకారముగా బుట్టలో నుంచుచుండెను. ఆ ఆముక్తమాల్యములనే విష్ణుచిత్తుడు స్వామికి సమర్పించుట జరుగుచుండెడిది.

ఒక దినమున విష్ణుచిత్తుడు స్వామికర్పించు పూలమాలయందు ఒక దీర్ఘ కేశమును జూచి శ్రీ గోదాదేవిని ప్రశ్నించును. ఆమె మాల్యములను ప్రతిదినమును నలంకరించుకొని బుట్టలో పెట్టుచుంటినని విషయమును దెలుపును. విష్ణుచిత్తుడు గోదాదేవిని కోపించి, నూతన మాల్యమును స్వామికి దీసికొని పోయెను.

విష్ణుచిత్తుడు తెచ్చిన నూతన మాల్యమును స్వామి మూర్తిపై నిలువ లేదు. విష్ణుచిత్తుడు కలతబొందెను. స్వామి స్వప్నమునందు సాక్షాత్కరించి "నీ కొమరిత ధరించిన మాల్యములే నాకు మక్కువ" అని వాక్రుచ్చెను.

శ్రీ గోదాదేవిని తమిళములో 'చూడికుడుత్తనాంచారు' అని అందురు. అనగా "ధరించిన పూలదండ నిచ్చునది" అని యర్థము. ఈ చూడికుడుత్త పదమునే సంస్కృతీకరించి 'ఆముక్తమాల్యద' అని పేరుపెట్టి సాహితీ సమరాంగణ చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలవారు గొప్ప ప్రబంధ మును రచించిరి.

శ్రీ గోదాదేవి స్వామి శుద్ధాంతమును జేరగోరి ఆలనాడు గోపిక లాచరించినట్లు మార్గళీ వ్రతమును (హరిపూజ) ఆచరించును. మధురభక్తి రసభరితములైన 'తిరుప్పావై' అను ముప్పది పాశురములు వ్రాసి తన చెలులతో మార్గళియందు వ్రతమాచరించి, ఆలయమూర్తి వటపత్రశాయికి వినిపించును.

విష్ణుచిత్తుడు తన కుమార్తె విరహవేదనను స్వామికి అమాయక ముగా విన్నవించుకొనెను. స్వామి స్వప్నమందు ప్రత్యక్షమై ఆమెను శ్రీ రంగమునకు తీసికొని పొమ్మనెను. విష్ణుచిత్తుడట్లే గోదాదేవిని శ్రీరంగ మునకు తీసికొని పోవును.

శ్రీరంగమునందు విష్ణుచిత్తుడు శ్రీరంగనాథుని సేవించి స్తుతించెను. శ్రీరంగనాథుడు అతని మనస్సునందుగల కోరికను తెలిసికొని శ్రీగోదా దేవిని తన శుద్ధాంతమునకు జేర్చుకొనెను. ఒక మాయారూపిణిని అస్థానము నందుంచెను.

తీర్థప్రసాదములు స్వీకరించిన తరువాత అందఱు విడిదికి వచ్చిరి. కాని పల్లకిలో గోదాదేవి కనిపించలేదు. విష్ణుచిత్తుడు దుఃఖించుచు పోయి శ్రీరంగనాథస్వామికి విన్నవించుకొనును. స్వామి కూతునింటివద్ద నుంచు కొని యిచ్చట మొఱవెట్టుట న్యాయము కాదని శ్రీరంగనాథుడు పలికెను.

విష్ణుచిత్తుడు తన విడిదికి బోయి చూడగా శ్రీగోదాదేవి యచ్చటనే కని పించెను.

తరువాత విష్ణుచిత్తునకు శ్రీరంగనాథస్వామి శ్రీగోదాదేవి యందు గల ప్రేమను వ్యక్తము చేయును. బ్రహ్మాదిదేవతలను రాయబారమంపును. విష్ణుచిత్తుడంగీకరించి స్వామి తన గ్రామమైన విల్లిపుత్తూరునకు పరివారముతో వచ్చినచో పాణిగ్రహణము సేతునని పలుకును.

అట్లే స్వామి తన పరివారముతో విల్లిపుత్తూరునకు వచ్చి శ్రీగోదా దేవిని వివాహమాడుట జరుగును. ఈ కథా వృత్తాంతమునే గైకొని శ్రీకృష్ణదేవరాయలవారు 'ఆముక్త మాల్యద'ను రచించిరి.

కాని కొన్ని వైష్ణవ గ్రంథములలో శ్రీరంగేశ్వరుడు శ్రీ గోదాదేవిని శుద్ధాంతమునకు జేర్చుకొనిన పిదప గోదాదేవి తిరిగి రాలేదనియు, విష్ణు చిత్తుడు విడిదికి వచ్చి పిలువగా శ్రీ గోదాదేవి 'ఆ' యని మాత్రము పలికె ననియు, కనిపింప లేదనియు గలదు.

అంతట విష్ణుచిత్తుడు శ్రీ స్వామి తన కూతును శుద్ధాంతమునకు జేర్చుకొనెననియు, తనకూతు కోర్కె నెఱవేరినదని భావించి, విష్ణుచిత్తుడు తన గ్రామమైన విల్లిపుత్తూరు వచ్చి తన కూతుమూర్తిని గావించి శ్రీమన్నారు రంగనాథస్వామితో వైభవముగా వివాహము గావించినట్లు గలదు.

శ్రీకృష్ణదేవరాయలవారు ఆముక్తమాల్యదలో కావ్య సౌందర్యము నకై శ్రీగోదాదేవి వివాహమును కల్పించి యుండవచ్చును. ఏమైనను శ్రీగోదాదేవి విల్లిపుత్తూరు నందలి వటపత్రశాయిని పూజించినది శ్రీకృష్ణునిగా భావించి వ్రతమాచరించినది. శ్రీరంగనాథస్వామి శుద్ధాంతమునకు జేరు కున్నది. పైమూడు మూర్తులను హరిరూపములుగనే ఆమె భావించినది. హరిని పూజించినది. ఆ హరి శుద్ధాంతమునకే జేరుకున్నది.

# తిరుప్పావై గీతములు

## (ఇతివృత్తము)

తిరుప్పావై గ్రంథములో ముప్పది పాశురములు గలవు. పాశుర మనగా గీతమని యర్థము. ప్రతి పాశురము ఎనిమిది పంక్తులలో గలదు.

మధుర భక్తిరస భరితములైన ఈ గీతములు విల్లిపుత్తూరునందలి విష్ణుచిత్తుని తనయ శ్రీగోదాదేవి రచించినటుల ముప్పదియవ పాశురము వలన దెలియుచున్నది.

శ్రీమద్భాగవతమునందు వ్రేపల్లెవాడలో గోపకన్యలు ధనుర్మాస మున తెల్లవారుఝాముననే యమునానదిలో స్నానము లాచరించి, తడి యిసుకతో కాత్యాయనీదేవిని నిర్మించి, 'శ్రీకృష్ణుడు మగడు గాగ జేయుము తల్లీ!' యని కాత్యాయనీదేవి వ్రతమాచరించినటుల గలదు.

తిరుప్పావై పాశురము లందలి ఇతివృత్తము శ్రీగోదాదేవి హరి యందు ననురాగబద్ధయై, తన నొక గోపకన్యగను, తన చెలులను గోప కన్యలుగను భావించి, తన చెలులను హరిని పూజింప యమునా నదిలో జలకములాడ రమ్మని మేలుకొలుపుట, స్నానములాడి చెలులతో స్వామి మందిరమున కేతెంచి, ద్వారరక్షకులకు వందనము లాచరించుట, మందిర ప్రవేశముజేసి స్వామిని, ఇతర దేవతలను మేలుకొలుపుట, పరవాద్యము లను స్వామినుండి పొందుట, (పరవాద్యము లనగా వ్రతమాచరించుటకు వలయు పరికరములు) వ్రతమాచరించి, సమాప్త దినమున స్వామిని కొన్ని కోరికలడుగుట, తరువాత ఆత్మసమర్పణము గావించుకొని జన్మజన్మలకు భక్తిని, బాంధవ్యమును ప్రసాదింపుమని వేడుకొనుట, మంగళాశాసనముతో సమాప్తమగును.

ఇందలి మొదటి మూడుగీతములు మార్గశీవ్రత మహాత్మ్యమునుగ్గ డించి, ప్రవృత్తి నివృత్తులను నిర్దేశించును. నాల్గవ గీతము చక్కని వర్ష ములు కురిపింపుమని పర్జన్యుని వేడుకొనుట గలదు.

ఐదవ గీతమునుండి పదునైదవ గీతమువఱకు మార్గశీవ్రత మాచరింప జలకములాడ రమ్మని చెలులను మేలుకొలుపుట, పదునాఱవ గీతమున చెలులతో జలకములాడి, స్వామి మందిరమున కేతెంచి ద్వార రక్షకులకు వందనము లాచరించుట, పదునేడవ గీతమునుండి యిఱువదిమూడవ గీతమువఱకు స్వామిని, ఇతర దేవతలను మేలుకొలుపుట, ఇఱువది నాల్గవ గీతము స్వామిని దర్శించి మంగళ నీరాజనమిచ్చుట గలదు.

ఇరువదియైదు, నిఱువది యాఱవ గీతములు పరవాద్యము లిమ్మని స్వామిని వేడుకొనుట (పరవాద్యములనగా శంఖములు, వాద్యములు, వైతాళికులు, దీపమాలికా స్తంభములు, వితానములు, తులసీదళ మాల్యములుమున్నగునవి. ఇఱువదియేడవ గీతమున వ్రతసమాప్త దినమున కొన్ని కోరికలను యాచించుట, ఇఱువది యెనిమిది, ఇఱువది తొమ్మిది గీతములు జన్మ జన్మలకు ఆత్మ యున్నంతవఱకు భక్తిని, బాంధవ్యమును గోరుకొనుట, ముప్పదవ గీతము ఫలశ్రుతితో సమాప్తమగును.

మార్గశీవ్రత మనగా ధనుర్మాస వ్రతమని యర్థము. సూర్యుడు ధనుస్సునందు ప్రవేశించినది మొదలు మకరరాశిలో ప్రవేశించునంతవఱకు (ముప్పది దినములు) కన్యలు ఈ వ్రతమాచరింతురు. ఈ వ్రతమాచరించినందువలన కన్యలు కోరిన వరుని పొందుదురనియు, చక్కనివర్షములతో దేశము సుభిక్షముగా నుండుననియు పురాణములలో చెప్పబడినది గోపకాంతలు ఈ ధనుర్మాసమున కాత్యాయనీదేవి వ్రతమాచరించినట్లుగను, శ్రీహరిని పొందినట్లుగను శ్రీమద్భాగవతమునందు గలదు.

శ్రీగోదాదేవి కలియుగమున, అందునను దక్షిణ భారతమున జన్మించినది. తాను పొందదలచిన భర్త సర్వవ్యాపకుడైన శ్రీకృష్ణుడు! భగవంతుని యవతారములలోగూడ శ్రీకృష్ణుని యవతారమువలె జీవులతో సన్నిహితత్వము మఱి యే అవతారమునను గనిపింపదు. అందువలననే ఆమె శ్రీనందగోప కుమారుని ప్రేమించినది.

తాను ప్రేమించిన నందగోపకుమారుడు, గోపికలు వ్రేపల్లె, యమునానది మున్నుగునవిలేవు. తానున్నది కలియుగమున! తానేమో నంద గోపకుమారుని ప్రేమించినది? అదెట్లు సాధ్యపడును?

అందువలన శ్రీగోదాదేవి తననాక గోపికనుగా, తన చెలులను గోపికలుగా, విల్లిపుత్తూరునే వ్రేపల్లెగా సమీపముననున్న నదినే యమునగా, తన గ్రామమునగల వటపత్రశాయి మందిరమునే నందగోపకుమారుని మందిరముగా భావించి ఆలనాడు గోపకన్యలు వ్రతమాచరించినటుల తానును వ్రత మాచరించినది. గోపకాంతలు శ్రీకృష్ణుని పొందినట్లు శ్రీగోదాదేవియు హరిని పొందినది.

శ్రీమద్భాగవతమునందు గోపకాంతలు హరిని పొందుటకు యమునలో జలకములాడి శ్రీకాత్యాయనీదేవిని పూజించినటుల గలదు. శ్రీగోదాదేవి అటులగాక జలకములాడి చెలులతో నేటుగా హరినే పూజించుట తిరుప్పావై గీతములందుగలదు.

ఇందలి ప్రతిపాశురము స్వామియందు ప్రణయము, బాంధవ్యము భక్తియనుభవింపవలెననెడి భావము వ్యక్తమగుచున్నది. శ్రీమద్భగవద్గీత యందలి చరమ శ్లోకమువలె తిరుప్పావైనందలి 28, 29 పాశురములు ప్రధానములయినవి. ఆ గీతములు భగవంతునికి ఆత్మసమర్పణగావించి ఆత్మయున్నంతవఱకు భక్తిని, బాంధవ్యమును గోరుచున్నవి.

శ్రీయుత డా॥ అరిపిరాల విశ్వంగారు శ్రీ సముద్రాలవారి కృష్ణదాసి పీఠికలో దెలిపినట్లు "గోదాదేవి పరవశ భక్తిగానం - జగాంతాల వెనుక - యుగాంతాల దనుక పరిస్పందించే ప్రణవ పరంపర"॥

అట్టి మహనీయ గీతములకు- అనుకరణములకు అనుకరణములైన నా యీ గీతములు సహృదయుల నేమాత్రము స్పందింపజేసినను ధన్యునిగా భావించుకుందును.

... ★ ...

# అభిప్రాయములు

ఆంధ్ర పత్రిక–గ్రంథ సమీక్ష హరిదాసి (పావైపాటలు)

కూర్పు : పి. దుర్గారావు　　　　చెరుకుపల్లి పోస్టు
(వయా) నక్రేకల్　　　　నల్లగొండజిల్లా

వెల : రెండురూపాయలు　　పుటలు : 40

వైష్ణవభక్తి సాంప్రదాయాన్ని అనుసరించే వారిచే శ్రీలక్ష్మీదేవి యవతారమైన శ్రీగోదాదేవి పాడిన భక్తిరస భరితములయిన తిరుప్పావై గీతాలు అతి పవిత్రములుగా భావింపబడుతున్నాయి.

ఈ గీతాలను సుప్రసిద్ధ భావకవి కృష్ణశాస్త్రిగారు కూడా తిరుప్పావై పేరుతో అనువదించారు.

ఈ రచయిత తెలుగులో వచ్చిన అనువాదాలతోపాటు మఱికొన్ని వ్యాఖ్యానాలనుగూడా చూసి, తన శక్తిమేరకు మంచి అనువాదాన్నే చేశారని చెప్పవచ్చును. ఇందులో మొత్తం 30 గీతాలున్నాయి. ఎక్కువ గేయాలు సరళంగా, సాఫీగా, పొందికగా నడిచాయి. గేయానికి 'కావలసిన' భాషను, బాణీని ఎన్నుకోవడంలో రచయిత కృతకృత్యులైనారు.

(ఓ. స.)

జ్ఞానపీఠ బహుమతి గ్రహీతలు

## గౌరవనీయులు

## డా॥ సి. నారాయణరెడ్డిగారి అభిప్రాయము

హైద్రాబాదు
**31-1-89**

మీరు పంపిన హరిదాసి అందినది. తిరుప్పావై గీతాలకు అనుసరణమైన మీ రచన స్వతంత్ర రచనలా వుంది. గేయాన్ని యతి, నియతితో కుంటువడని శైలిలో వ్రాసే నేర్పు మీకు అలవడింది. సంతోషం.

మీ
సి. నా. రె.
(సి. నారాయణరెడ్డి)

శ్రీ పి. దుర్గారావు
యం. ఓ. యల్.
చెరుకుపల్లిపోస్టు
వయా నక్రేకల్
నల్లిగొండజిల్లా

17-3-1989

## ఉన్నత పదవిలోనున్న ఒక ప్రఖ్యాత సాహితీవేత్త అభిప్రాయము

"మీకు జాబు ఎప్పుడో వ్రాయాల్సింది. మీ పుస్తకం 'హరిదాసి' చాలకాలం క్రితమే చేరినది. మీ ప్రేమకు కృతజ్ఞుణ్ణి. మీరు 'తిరుప్పావై'కి కావించిన స్వేచ్ఛానువాదం మనోహరంగా వుంది. మీ నిర్మల చేతస్సు, భక్తి స్పష్టంగా గోచరిస్తున్నవి. 'మార్గశీవ్రత మహాత్మ్యం' నన్ను మిక్కిలిగా ఆకట్టుకున్నది. మీ రచన మధురంగా వున్నది. మీరిలాగే తమిళ భక్తిగీతాల్ని అనువదించండి. భగవంతుడు మీతో జేయిస్తాడు."

.... .... ....

హైదరాబాదు

12 అక్టోబరు 87

## అభిప్రాయములు

గౌరవనీయులైన పి. దుర్గారావుగారికి—

మీ పుస్తకము మఱియు మీ ఉత్తరము సకాలములో అందినవి. పుస్తకము చదివితిని. చక్కగా, అచ్చమైన తెలుగులో, అతిసామాన్యమైన పదపొందికతో, సామాన్యులకుకూడా సులభంగా అర్థమగునట్లు వ్రాసినందుకు చాలా సంతోషించినాము. మా నాన్నగారు, అన్నదమ్ములు అందరం చదివినాము.

చిన్నప్పుడు తిరుప్పావై తమిళ గీతాలు నేర్చుకున్నాం. కాని అర్ధాలు, సారాంశం అర్ధంకాలేదు. కాని ఇప్పుడు మీగీతాలతో, 'తిరుప్పావై పైవి ఓ చక్కటి అభిప్రాయం గలిగింది.

గౌరవనీయులైన

ఒక పాఠకుడు

# మాతృవందనము !

ఓహో! నా జన్మభూమి! ఓహో! నా మాతృభూమి!
ఓహో! నా కన్నతల్లి! వందన మిదె ప్రియభారతి!
ఓహో! నా జన్మభూమి! ఓహో! నా మాతృభూమి!

సకలసస్య శ్రీనిలయిని! సాధుమార్గ శుభదాయిని!
సర్వలోక జనపూజిత! సామగాన సురభాషిణి!
సకలధర్మ సహజీవన సంస్కృతి విలసిత శోభిని!
పుణ్యకర్మ సువిరాజిత పూర్ణకలా తేజోమయి!

ఓహో! నా జన్మభూమి! ఓహో! నా మాతృభూమి!
ఓహో! నా కన్నతల్లి వందనమిదె! ప్రియభారతి!

గంగ యమున గోదావరి కావేరీ కృష్ణవేణి!
ఉన్నత హిమ గిరి శిఖరము లొప్పిన శుభ కల్యాణి!
అడుగడుగున పుణ్యభూము లమరు విమల సౌమ్యమూర్తి!
మధుర కావ్య గేయ శిల్ప మంజులతర శివగాయని!

ఓహో! నా జన్మభూమి! ఓహో నా మాతృభూమి!
ఓహో! నా కన్నతల్లి! వందనమిదె! ప్రియభారతి!

సత్యము శివ సుందరములు సర్వదిశలు విలసిల్లిన
ఈ సుందర కర్మభూమి! ఈ పవిత్ర దివ్యధాత్రి!
నీ స్వరూప విలసనమే! నీ యనంత దర్శనమే!
అమ్మా! నీ యాశీస్సులు నలరి వేడుచుంటి నమ్మ!

ఓహో! నా జన్మభూమి! ఓహో నా మాతృభూమి!
ఓహో! నా కన్నతల్లి! వందనమిదె ప్రియభారతి!
ఓహో! నా జన్మభూమి ఓహో! నా మాతృభూమి!

# దేవతా వందనము

వాణీ! వీణాపాణీ! వందిత జన సకలలోక!
కామిత విద్యా ప్రసన్న! కల్యాణీ! శుభదాయిని!
వాణీ! వీణాపాణీ! వందిత జన సకలలోక!

యోగివంద్య! జ్ఞానజ్యోతి! సారస్వత స్వాదురూప!
మృదుపద సుందరభావన! కవికులజన వరదాయిని!
విశ్వరూప! విమలచరిత! అక్షరరూపిణి భారతి!

లలిత లలిత పదశోభిని! లాలిత సుందర భాషిణి!
ఉదయసంధ్య అరుణారుణ రేఖాంకిత సదయనేత్రి
కరుణామయి! కావ్యగేయ గాన కళా సుప్రసన్న!

అజరుద్రాచ్యుత పూజిత! ఆదిరూప! సుఖదాయిని!
బుధసేవిత! ధవళవర్ణ! భూరికృపానంద లహరి!
లలితకళా నందమూర్తి విలసిత చైతన్యమూర్తి!

మానవ విజ్ఞాన భాండ మధుర సుధా కలశ హస్త!
శివరూపిణి! ప్రణవనాద! తేజోమయి! దీపలేఖ!
అఖిల జీవకోటి హృదయ! ఆనందిని! శ్రీదుర్గా!

వాణీ! వీణాపాణీ! వందిత జన సకలలోక!
కామిత విద్యా ప్రసన్న! కల్యాణీ! శుభదాయిని!
వాణీ! వీణాపాణీ! వందిత జన సకలలోక!

# శ్రీ ప్రభాత గీతాలు

## (శ్రీ గోదాదేవి పాటలు)

### (మార్గశీర్ష వ్రత మహాత్మ్యము)

అమ్మలారా! రండి! కొమ్మలారా! రండి!
వ్రేపల్లెవాడలో గోప కన్నియలార!

కంకణ ధ్వనులతో గటకములు గదలాడ
కడువేడ్క భక్తితో గదిలిరారే చెలులు! ॥అమ్మ॥

మాధవుని రూపమగు మురళి మాసమిది
పూర్ణిమా దివసమే! పులకించు వెన్నెలే!
మార్గశీ వ్రతముతో మాధవుని బూజింప
మనసు బూనితిమి గదె! మానినులు మేల్కొనుడు! ॥అమ్మ॥

బాలసూర్యుని ప్రభలు ప్రభవ మొందక ముందు
జలకంబు లాడగా చెలులు వే రాగదరె!
హరిని బూజింపవలె యర్చనల కీర్తనల!
ఆత్మార్పణము సేయ యతివలారా రండి! ॥అమ్మ॥

కలువకన్నులతోని కదలాడు ముంగురుల
అల యశోదకు ముద్దు లలలారు మురిపంబు!
చంద్రబింబము బోలు నందాల మోముతో
నందు నింటను బెరుగు నడయాడు బాలుడే! ॥అమ్మ॥

శ్యామసుందరుడు శుభరాముడే పరమాత్మ
రూపుడే! మన వ్రతము బ్రాపు! బ్రోచెడివాడు!
పరవాద్యముల నొసగి పాలించు మన వ్రతము!
జలకంబులాడ జలజాక్షు లందరు రారె! ॥అమ్మ॥

భువనమందు వసించు పుణ్యాత్మకులు ఘనులు!
మా వ్రతము నియమముల మర్యాద వినుడూ!

ఈ ధనుర్మాసమున యీ వ్రతముతో హరిని
బూజింపగా దీరు బూర్ణమగు గోరికలు!

భువనమందు వసించు పుణ్యాత్మకులు ఘనులు
మా వ్రతము నియమముల మర్యాద వినుడూ!

పాలసంద్రము పైని బవళించు విష్ణువును
పాదముల మది నిలిపి పరవశంబును లేచి
సంజ వెలుగులకు మును స్నానంబు లాడవలె!
పరమేశ్వరుని దలచి భక్తి పూజింపవలె! ॥భువన॥

అణువణువు నిండినా యఖిలాండ నాయకుని
భజియింపగా వలయు భక్తితో నెలయంత!
నోమునోచిన నాళ్ళు నేమమున భక్తితో
బాడవలె గీతములు భక్తితో బరమేశు! ॥భువన॥

పూలు ముదువగ రాదు బాలు దేనెల వదిలి
కలువ కన్నుల గాటుకలను నిడగారాదు!
అచ్యుతా! మాధవా! అఖిలేశ్వరా! యనుచు
పరమాత్మ బాడవలె భక్తి శ్రద్ధలతోని! ॥భువన॥

పరుల కపటకృతి జేసి బాధింపగా రాదు
కఠినోక్తులను బలికి కలత జేయగరాదు!
దానధర్మాల మఱి తగురీతి జేయవలె
హరిని మదిలో దలచి యానంద మొందవలె! ॥భువన॥

ఈ మార్గశీవ్రతము నిష్ఠభక్తిని సేయ
మదికోరికలు దీరు మాధవుని దయచే!

ఈ వ్రతము ఫలముగా నీధరణి జనులంత
ఆనంద హర్షముల నలరారుదురు చెలి!

ఈమార్గశీవ్రతము నిష్ఠభక్తిని సేయ
మది కోరికలుదీరు మాధవుని దయచే!

బలిని పాతాళమున ప్రభుని జేసిన హరిని
స్మరియించుచును మనము స్నానమాడితి మేని!
నవధాన్యములు బండు నవజీవనము వెలయు!
ఈతిబాధలు దొలగు నీడేరు గోరికలు! ॥ఈమార్గశీ॥

నెలనెలా మూడు వానలు గురియు ధరణిపై
కలకలా నదులు మఱి సెలయేఋలును బారు!
కొలనులన్నియు నిండు మీలు గంతులువేయు
కలువ దామరలపై కరము దుమ్మెదలాడు! ॥ఈమార్గశీ॥

కుండపొదుగుల పాలు గురియు ధేనువులు ధర
సాధుజన సంఘములు సంతసంబున నుండు!
లేమితన మీ ధరణి లేకుండ మాయమగు
ప్రతిగృహము శోభిల్లు పసుపు తోరములతో! ॥ఈమార్గశీ॥

తొలిసంజ యుదయాద్రి తూలియాడక మున్న
యమునా తరంగిణిని యమల జలకములాడి!
కమలనాభుని వరదు! కాంతు! బరంజ్యోతి!
నీరజాక్షుని గొలువ నిదుర మేల్కొని రారె! ॥ఈమార్గశీ॥

## (5)

### (శ్రీ గోదాదేవి చెలులను మేలుకొలుపుట)

ఒప్పులా కుప్పలూ! ఒయ్యారి భామలూ!
హరినామమును దలచి యాత్మసుఖమును గనుడు!

జన్మజన్మల గలుష కర్మములు నశియింప
చిత్తమును హరిజేర్ప చెలియలారా రండి!

ఒప్పులా కుప్పలూ! ఒయ్యారి భామలూ!
హరినామమును దలచి యాత్మసుఖమును గనుడు!

మాయామయుడు జగతి మర్మ మెఱిగిన వాని
మధురాపురము నేలు మాధవుని యచ్యుతుని!
యమున యొడ్డునజేరి యాడిపాడేవాని
పూవులను బూచించి పురుషార్థమును గనుడు! ॥ఒప్పులా॥

గోప వంశమునందు వ్రేపల్లె వాడలో
కల్యాణ దీపమై కరుణ జూపేవాని!
తల్లి కడుపున కెపుడు చల్లదనమును గూర్చి
అల కంసు కడుపులో నగ్నిశిఖి యగువాని! ॥ఒప్పులా॥

అల్లనల్లన రండి! మెల్ల మెల్లన రండి!
హరిని మనమున దలచి యంజలుల ఘటియించి
మల్లెలను మొల్లలను మంచి చేమంతులను
అలరి పూజింపుదము! నాత్మార్పణముతోని! ॥ఒప్పులా॥

పులకించి భక్తితో బూజించి శ్రీహరిని
గతము జేసిన పాపకర్మములు నశియించు!
ముందు జేసే పాప కర్మములు హరికరుణ
అగ్నిలో దూదివలె హరియించునే చెలులు! ॥ఒప్పులా॥

## (6)

చెలియరో! తెలవారె! చిన్నారి! పొన్నారి!
నిదుర లేవే చెలియ! నిదుర లేవేమే!

సిందూరములు మొలిచె చిత్రముగ తూర్పుదిశ
పసుపు కుంకుమ ఛాయ బంగారు కాంతులను!

చెలియరో! తెలవారె చిన్నారి! పొన్నారి!
నిదురలేవే చెలియ! నిదురలేవేమే!

చిలుక గోరింక లవె చెట్టుకొమ్మల పైని
కిలకిలా రావములు క్రీగంటి వినవమ్మ!
గుడిగంటలవె మ్రోగె! ముడిపడినభక్తితో
స్నానమాడగ రమ్మ! సఖియ నిద్దురలేచి! ॥చెలియరో॥

అఖిలేశ్వరుండు శ్రీ అచ్యుతాలయమందు
శంఖనాదము లవిగో! చాన వినలేవమ్మ?
వేదపఠనము లవిగో! వినిపింప రావటే
హరి! మాధవా! యనెడి యర్చించు కీర్తనలు! ॥చెలియరో॥

విషపు చను పాల్ద్రావి విదిలించి రక్కసిని
మధురమూర్తిని జేసి మన్నించు శ్రీవిభుని!
మాయశకటుని దన్ని మర్దించువాని 'హే
పతితపావన!' యనెడి ప్రార్థనలు వినరావ? ॥చెలియరో॥

పాలకడలిని పాము పాన్పుపై నిదురించు
పరమేశ్వరుని మదిని భక్తితో భావించి!
ఋషులు, యోగులు, మునులు కృష్ణ! కృష్ణా! యనుచు
ధ్యానించు భజియించు ధ్వనులు వినరావటే? ॥చెలియరో॥

## (7)

ఓసి! లే జవరాల! ఓసి వ్రజ వగలాడి!
వినలేవటే చెవుల? కనరావటే కనుల?

మాధవాలయమందు, మధుర గీతధ్వనులు
శుభనాదములు నుంత సుదతి వినరావటే?

ఓసి లే జవరాల! ఓసి వ్రజ వగలాడి!
వినలేవటే చెవుల? కనరావటే కనుల?

వానకోయిల పలుకు వార్త వినరాదటే?
పంజరములో జిలుక పలుకు వినరాదటే?
తెలవార వచ్చెనే! చెలియ నిద్దుర లెమ్మి!
జలజాక్షు బూజింప జలకంబు లాడుదము! ॥ఓసి॥

కాలి యందెలు ఘల్లు ఘల్లు మనుచును నుండ
కటిసూత్రములు వింత కాంతు లీనుచునుండ!
కురుల పూవాసనల గోపకాంతలు లేచి
కవ్వములు దఱచేటి సవ్వడులు వినరావ? ॥ఓసి॥

కేశి రక్కసు ద్రుంచి వాసి కెక్కిన వాని
హరి కృష్ణ! మాధవా! యచ్యుతా! యని మేము!
నిఖిలేశు గుణములను నీ వాకిటను నిలిచి
సంకీర్తనలు బాడ సఖియ వినరావటే? ॥ఓసి॥

ఇంత నిద్దుర దగున? యింతి! ఓ చేమంతి!
ఓచిన్ని దొరసాని! ఓ యిందువదనా!
తలవాకిలిని దెఱచి తరలిరావే వేగ
స్నానమాడగ చెలులు తరలి పోసాగిరే? ॥ఓసి॥

(8)

ఇంకనా యీ నిదుర? యింకనా బవళింపు!
చాలు చాలును నిదుర సఖియ వే లేవే!

మార్గశీ మాసమున మాధవుని బూజింప
మనసు బూనితిమిగదె! మగువరో! లేలెమ్మ!

ఇంకనా యీనిదుర యింకనా బవళింపు
చాలుచాలును నిదుర సఖియ వే లేవే!

తొలికోడి కూసెనే! తెలవారుచున్నదే!
మంచు ముత్యాలతో మహి తెల్లనయ్యెనే!
మంచు పచ్చిక మేయ మందగా ధేనువులు
దరలుచున్నవి చూడు! తరుణి వే లేవమ్మ! ॥ఇంకనా॥

చప్పటుల తాళముల సరస గీతములతో
స్నానమాడగ బోవు జలజాక్షులను నిలిపి
నిను లేప వచ్చితిని! నీరజాక్షిరో! లెమ్మ!
కలువకన్నులు దెఱచి కాంత! వే రాగదవె! ॥ఇంకనా॥

తొలి సంజలవె జూడు! దోరణము గట్టెనే!
కమలములు వికసించె! కలువలవె ముకుళించె!
పూర్ణపురుషుని గొలువ బూన్కి బట్టితిమిగదె!
జాలంబు సేయగా జలజాక్షి! తగునటే? ॥ఇంకనా॥

అశ్వముఖ రక్కసుని యణచివేసిన వాని!
చాణూర ముష్టికుల స్వర్గమంపిన వాని!
వీణాది వాద్యముల వేడుకను భజియింప
మన కోరికల దీర్చి మన్నించునే చెలియ! ॥ఇంకనా॥

మామయ్య కూతురా! మగువ లే దెలవారె!
కలువకన్నులు దెఱచి కాంత! విను మాటా!

మణికవాటము దెఱచి మముగూడ రాగదే!
జలకమాడగబోవు జలజాక్షులము చెలియ!

మామయ్య కూతురా! మగువ లే దెలవారె
కలువకన్నులు దెఱచి కాంత! విను మాటా! ॥మామయ్య॥

పరిమళపు దీపముల బసిడికాంతులు వెలయు
మణిఖచిత సౌధమున మంజులంబగు శయ్య!
నియమమును విడనాడి నిదురించు చుంటివా?
తామరలు వికసించె! తరుణి! యిక లేవమ్మ! ॥మామయ్య॥

మార్గళీ మాస మను మాట మఱచితి వేమొ!
మాధవుని బూజింప మర్యాద దాటితివొ!
స్నానంబు లాడుటకు సఖియ భయ పడితివో!
కలువ లవె ముకుళించె కాంత! యిక లేవమ్మ! ॥మామయ్య॥

(అత్తను సంబోధిస్తూ)

అత్త నీ సుకుమారి యవిటిదా? చెవిటిదా?
మూగదా? మురిపాల ముద్దు నీ చిన్నారి?
ఎటు కదలకుండగను బటు మంత్ర మేసితివొ?
గాఢ నిదురను మునుగ కట్టు గట్టితివేమొ! ॥మామయ్య॥

జలకంబు లాడగను సమయమాయె నటంచు
నీ ముద్దులాడి నిక నిదురలేపవె అత్త!
శ్రీకరా! పరమాత్మ! శ్రీరామ! కృష్ణయని
వేయు హరినామములు వేడ్క బాడితిమి కద! ॥మామయ్య॥

## (10)

ఓసఖీ! ఓచెలీ! ఒకమాఱు బలుకవే!
మణికవాటము దెఱచి మాతోని గూడి!

హరినామ కీర్తనలు హరియించు బాపములు
గొంతు గలుపవె చెలి! గోవింద స్తుతులతో!

ఓసఖీ! ఓచెలీ! ఒకమాఱు బలుకవే
మణికవాటము దెఱచి మాతోని గూడి!

తలుపుదీయక నీవు దగ లోపలనె యుండి
మగువరో! మామాట మన్నింపకున్నావు!
అతులైన సరిసరియె! యతులె లోపలయుండి
కలుపవే నీ గొంతు గమలాక్షు కీర్తనల!

పడతి హరివ్రతముచే బరమ సుఖముల నంది
అనుభవింపగ గోరు నతివ! మా తల్లిగదు!
నిదుర మేల్కొనవమ్మ! నీలకర్ణుని దలచి
గొంతు కలుపవె చెలియ! గోవింద కీర్తనల!

వైజయంతీమాల వక్షమున ధరియించి
పంచాయుధములతో బాలించు లోకములు!
ఆది మధ్యాంతముల నలరెడి పరంజ్యోతి
పరవాద్యముల నిచ్చి బాలించునే చెలియ!

అల కుంభకర్ణుండు నలరి యోటమి నంది
తననిద్దురను నీకు దగనిచ్చి పోయెనా?
పరవాద్యముల నంది పతితపావను దయను
బరమార్థమును బొంది పరమసుఖ మందవే!

లేవె శుభగాత్రి! యిటు రావె! శోభనమూర్తి!
వ్రజవంశమున బుట్టి వర్ధిల్లు లతకూన!

చంద్రబింబము బోలు అందాల మోముతో!
కలువపూవుల సొగసు గనులొప్పు సుకుమారి!

లేవె శుభగాత్రి! యిటు రావె శోభనమూర్తి!
వ్రజవంశమున బుట్టి వర్ధిల్లు లతకూన!

కుండ పొదుగుల ధేను కోటిగల వారింట
సిరిసంపదలతోని చెన్నారు గృహమందు!
పొలకుల కులములో బరగ బుట్టినదాన!
ఓసి కలుముల రాణి! ఓసి వయ్యారి! ॥లేవె॥

ఈ మార్గశీమాస మింపొందగా రోజు
తెలిరేకలకు ముందు 'దిరుమలేశా!' యనుచు
జలకంబులాడి హరి జలజాక్షు బూజింప
ప్రతిన బూనితిమిగదె! యతివ మఱచితివేమొ! ॥లేవె॥

ఇందీవరశ్యాము సుందరుని మోహనుని
సర్వేశు భజియించు సఖియలందఱు మమ్మ!
సీతలుపు వాకిటను నిలిచి పాడే మేము
నీ వారమే సఖీ! నిదుర లేవే చెలియ! ॥లేవె॥

పంకజాక్షుని పాద పద్మములు వర్ణించి
కిమ్మనక నిదురింప కొమ్మ! తగునా నీకు?
జలకంబు లాడుదము! జలజాక్షు బూజింప
యిహము పరముల నంద యింతి మేల్కొన వమ్మ! ॥లేవె॥

ఏమి నిదురోగాని మెఱుగమే చెలియా!
ఏమాయ గ్రమ్మెనో! యెఱుగమే సఖియా!

నీ చిన్ని మనసిటుల నీరజాక్షుని మఱచి
మాయ నిదురను మునుగ మనసు గలతను బొందె!

ఏమి నిదురోగాని యెఱుగమే చెలియా!
ఏమాయ గ్రమ్మెనో! యెఱుగమే సఖియా!

నీదు వాకిలియందు నిలిచి జామైనదే
మంచు ముత్యాలతో మా తలలు దడిసెనే!
ఏమాయ నిదురయో యేపుగా నినుజుట్టె
కమలాననా! లెమ్మ! కాంత! తేజోవతీ! ॥ఏమి॥

తమ లేగలను దలచుకొని చేపు గొనుచున్న
ఆల చనుమొనల క్షీరములు గురియుచు నుండె!
ఉదయసంధ్యల కాంతు లోలాడె తూర్పుదెస
కమలములు గొలనిలో గాంత! వికసించెనే! ॥ఏమి॥

ఇలలేని సంపదలు గలవాని చెల్లెలా!
మాయమ్మ! మాతల్లి మాముద్దు గుమ్మరో!
మాయ నిదురను విడిచి మది నిలిపి హరిపైని
జలకంబులాడి శ్రీ జలజాక్షు బూజింపు! ॥ఏమి

రావణుని దునుమాడు రామకథ నంతటిని
పాటపాడగ ప్రజలు పారవశ్యము గొనగ!
వీధివారందఱును విని మేలుకొనిరి సఖి!
ఔరౌర! యికనైన యేలరి లేవవు నిదుర? ॥వీధి

తెలవారుచున్నదమ్మా! మా యమ్మ!
తొలికోడి కూత వినవమ్మా!

లేడి కన్నులదాన! లేవె బంగరుబొమ్మ!
భగవంతు బూజింప భక్తితో మేలుకొను!

తెలవారుచున్నదమ్మా! మా యమ్మ!
తొలికోడి కూత వినవమ్మా!

ఒక దైత్య మర్దనుని పరమపురుషుని హరిని
అకలంక చరితమును నాలపించుట వినవె?
భామ లందఱు గూడి భక్తి స్నానము జేయ
వైకుంఠు బూజింప పరవర్ణి! జని రెపుడొ! ॥తెలవారు॥

పక్షు లదె మేతకై పయనమగు చున్నవే!
గురు దస్తమించెనే! గుడితలుపు తెఱచిరే!
వేగుచుక్కయు బొడిచె! వేడ్కతో బాలకులు
పాఠములు బద్యాలు బఠియించు చుండిరే! ॥తెలవారు॥

ఈపుణ్య హేమంత మీ మార్గశీ యందు
సఖియ లందఱుగూడి స్నానమాడక యితుల
ఈ నిదుర యేలనే? యీరీతి దగునటే?
సఖియ! మన చెలులంత స్నానమాడగ జనిరి! ॥తెలవారు॥

మల్లె మాలతి, పొగడ మాలతీ పుష్పముల
హరిని బూజించి నీవందుకొను సంపదలు
చెలులతో గూడికొని శ్రీహరిని బూజింపు!
పరవాద్యముల బొంది పరమార్థ మందవే! ॥తెలవారు॥

నిదుర లేవే చెలియ! నెలత! బంగరుబొమ్మ!
అలరి నా పిలుపులను నాలించు దొరసాని!

తొలిసంధ్య రేఖలవె! తూర్పుదెస వికసించె!
జలకమాడగ రావె! జలజాక్షి సుకుమారి!

నిదుర లేవే చెలియ నెలత బంగరుబొమ్మ!
అలరి నా పిలుపులను నాలింపు దొరసాని!

కమలములు వికసించె కలువలవలె ముకుళించె!
తిరునామముల తోని తరుణి జియ్యరు లదిగొ!
కుంచె కోలలతోని గుడితలుపులను దీయ
యరుగుచున్నా రదిగొ! యలరు గీతధ్వనుల ॥నిదుర॥

మునులు యోగులు ముక్తి మూలపురుషుని హరిని!
ధ్యానించుచుండి రదె! జ్ఞాన వైరాగ్యముల
శ్రీవిష్ణు భక్తులదె చిద్విలాసుని గొలువ
హరికీర్తలతోని యరుగుచున్నా రదిగొ! ॥నిదుర॥

నేను మీ దరిజేరి నిదురలేపుదు ననుచు
నెఱవాది మాటలను నెఱి బలికితివి చెలీ!
సిగ్గుబడగా దగును! చేటి! నీ మాటలకు
ఆడి తప్పినదాన వైతివే చెలియరో! ॥నిదుర॥

అమ్మదొంగా! యెంత యల్లారు ముద్దువే
ఇంత నిద్దురబోవ యింతి నీకే తగును
మధుర వచనములచే మముజేర వే రావె
పతితపావనుని శ్రీ పరమాత్మ బూజింప! ॥నిదుర॥

## (15)

### (శ్రీ గోదాదేవి సఖియతో సంవాదము)

శ్రీ గోదాదేవి:

"ఓ చిఱుత రాజిలుక! ఓ మధుర శుభవాణి
హరిపూజ మఱచి యిటు నలస నిద్దుర తగున?
నీ కొఱకువేచి యిటు నిలిచి యున్నారమే
ఇకనైన తే లెమ్మ! యింతి జలకములాడ!

నోము మాటను మఱచి నేషమును విడనాడి
హరికీర్తనలు మాన యతివ! యిది తగునటే?
ఎవరి నిదురను నిటుల యెటుల దోచితివి చెలి!
వేచియుంటిమి పిలుపు విని వేగ రాగదే!"

చెలియ:

నుడికారి తనముతో నొవ్వజేయకుడమ్మ
తొలికోడి కూయగా తొయ్యలీ లేచితిని!
మాయ నిద్దురగ్రమ్మ మఱల నిదురను బోతి
క్షణమాగరమ్మ! నే చమ దెంచు చుంటినే!

శ్రీ గోదాదేవి :

క్షణమనగ దినములే! గడియ యన వత్సరము
గడప దాటుటయన్న కావలయు యుగములే!
సఖియ! నీ చతురత్వ సామర్థ్యములు దెలియు
గదుసుదానా! వేగ కదులు జలకములాడ!

చెలియ :

గడుసుదాన నటంచు గసరుకొనకందమ్మ
మాటమంతీ యందు మఱి మీరు జతురులూ!
కోపగింపను లెందు కొసరు మీ మాటలకు
జలకంబులాడ మన చెలులంత వచ్చిరా?

శ్రీ గోదాదేవి :

వచ్చినారమ్మ యిక విచ్చేయవే కొమ్మ!
ఒక్కొక్క చెలిని మఱి లెక్కించుకోవమ్మ!
హరినామములతోని యఱచి నిను బిలుచుచును
ఇచటనే తెలవారె! యింతి! నీ వాకిటను!

కరిని గాచినవాని కల్యాణ ధాముని
విశ్వరూపుని వేద విమల స్వరూపునీ!
పూజింపగా మేము బొలతి! పోవలయునే
చరచరా రావమ్మ! చాన జలకములాడ!

## (16)

(గోపికలు యమునానదిలో స్నానము లాచరించి,
స్వామిని దర్శించుటకై హరిమందిరమున కేతెంచి,
హరిద్వార రక్షకులను ప్రార్థించుట)

హరిద్వారమున నిలుచు అన్నలారా! వినుడు!
హరి మందిరము గాచు ద్వారపాలకులూ!

సుందర ధ్వజములను అందాల తోరములు
రాజిల్లు హరిద్వార రక్షకులు వందనము! ॥హరి॥

వందనంబులు మీకు! ముందుగా గొనుడయ్య!
వల్ల కాదని బలికి మళ్ళి రమ్మనకుడూ!
మణికవాటము దెఱచి మన్నింప మా మనవి
అలరి స్వామిని గాంచి మఱలిపోవుదుమయ్య! ॥హరి॥

వ్రత మాచరించుటకు వరతాళ వాద్యములు
యిత్తునని బలికె హరి యింపుగా మాతోని
జలకంబులాడి యిటు జలజాక్షు దర్శించి
పూజింప వచ్చితిమి పుణ్యపురుషులు వినుడు! ॥హరి॥

కల్లకపటము లేని గొల్ల కన్నెలమన్న!
సుందరుని గోవిందు జూడవచ్చితిమన్న!
నల్లనీ స్వామిపై నాట్యములతో బాడి
పూవు లర్పించి మా పురమునకు బోయెదము! ॥హరి॥

గోపాలదేవునకు గూర్మి దాసులమయ్య!
తలుపులను దెఱచి మము దర్శింపనిండయ్య!
కైశికీ రాగమున కల్యాణధామునికి
మేలుకొలుపులు బాడి మే మిదే బోయెదము! ॥హరి॥

(మందిరము ప్రవేశించి స్వామిని, యితర
దేవతలను మేలుకొలుపుట)

మేలుకొను గోవింద! మేలుకొను గోపాల!
ఆపదలు రాకుండ ఆదుకొను స్వామీ!

అన్నవస్త్రములిచ్చి యాలించి పాలించు
పరమ పురుషా! నీకు ప్రణతు లివె గొనుమా! ॥మేలు॥

తొలిసంధ్య ఉదయాద్రి తెలియాడక మునుపు
యమునా తరంగిణిని యమల జలకములాడి!
నీ దర్శనము గోరి నీ ద్వారమున నిలిచి
వేచియున్నామయ్యా! వే నిదుర లేవయ్యా! ॥మేలు

మూడులోకంబులను మూడడుగులను గొలిచి
ఆక్రమించితి వయ్యా! యఖిలేశ! వటుడవై!
చాలించు నీ నిదుర సకల లోకేశ్వరా!
పాలించు మమ్ము దయ భద్ర జీవేశ్వరా! ॥మేలు॥

తల్లి వ్రజభామినీ తన్వి యశోదమ్మ!
వందనంబులు గొనుము నంద గృహ దీపమా!
అల్లనల్లన లేచి మెల్లగా శ్రీహరిని
మేలుకొలుపుము తల్లి! మేలు జగతికి గలుగు! ॥మేలు॥

మేలుకొను బలదేవ! మేలుకొను బలవీర!
కనకమంజీరంబు గదలాడ పాదమున
తమ్ముడగు హరితోని దగ నిదుర లేవయ్యా!
మేలుకొని మనవి విని యేలుకో దయ మమ్ము! ॥మేలు॥

# 18

## (శ్రీ నీళాదేవిని మేలుకొలుపుట)

అల యశోదకు ముద్దు అందాల కోడలా!
అఖిల లోకేశ్వరుని యర్ధాంగి శ్రీదేవి!

ఓ నీళసుందరీ ఓయమ్మ మేలుకొను!
తలుపు దీయుము తల్లి దయగొనుము మామీద!

తొలికోడి కూసినది తొలిసంధ్యలవె తోణికె
గురివింద పొదలలో గోరింక పలికినది!
పంజరములో జిలుక పలుకు వినవేమమ్మ?
తలుపు తీయవదేమి? తప్పేమి మామీద? ॥అల॥

కందుకము కమలమును కరమునను ధరియించి
శ్రీహరికి సన్నిధిని జేరి నిలిచే దేవి!
చంద్రబింబము మించు అందాల మోముతో
అలరి భక్తుల కోర్కె లందించు మహాలక్ష్మి! ॥అల॥

హరి పూజకై మేము అలరి వచ్చితి మమ్మ!
కరుణింపుమమ్మ ఓ కల్యాణి వరలక్ష్మి!
అందఱముగూడి శ్రీ హరినామముల భక్తి
బాడుకుందము తల్లి పాటించు మా మనవి! ॥అల॥

నిదుర మేల్కొనుమమ్మ నీరజాక్షి పరోజ
పరమ సిరులకు కల్పవల్లి జగదీశ్వరీ!
శ్రీహరిని దర్శింప జేరవచ్చితి మమ్మ!
కల్యాణి హరి జేరు కాంక్ష నీదేర్పుమా! ॥అల॥

గజరాజ వరద! శ్రీకమలాక్ష! మాధవా!
పలుకవా ఒకసారి పలుకు బంగారమా?

నోరార బలుకగా నోటి ముత్తెములన్ని
రాలునా? జారునా? మేలుకొను జగదీశ!

గజరాజ వరద! శ్రీ కమలాక్ష మాధవా
పలుకవా ఒకసారి పలుకు బంగారమా? ॥గజరాజ॥

కప్పురపు దీపాల గదియందు సుకుమార
అగరు ధూపములతో ఆనందమును గొలుపు!
పరిమళము వెదజల్లు బాన్పుపై శయినించు
పరమపురుషా లేచి పలుకవా ఒకమాఱు? ॥గజరాజ॥

వికసించు విరులు గడు వేడ్క కొప్పున దాల్చి
పరమ సిరులకు కల్పవల్లి! జగదీశ్వరీ!
పదము లొత్తుచునుండ బాన్పుపై శయనించు
మాధవా!ఒకసారి మన్నింపు మావినతి! ॥గజరాజ

నిదురలే గోవింద! నిదురలే గోపాల!
వ్రతనియమ పాలనను వర్తిల్లు కన్నెలము!
జలకంబులాడి యిటు జలజాక్ష వచ్చితిమి
నీ దర్శనము గోరి నిదుర మేల్కొనుమయ్య! ॥గజరా

కలువ కన్నుల తల్లి! కల్యాణి శ్రీ నీళ
నీవైన దెలుపుమా నిఖిలేశ్వరునితోని!
మణి కవాటముదెఱచి మాధవుని మేల్కొలిపి
హరితోని మా వినతి హరిణాక్షి తెలుపదే! ॥గజరా

మేలుకో వనమాలి మేలుకో శ్రీకృష్ణ!
మేలుకో శ్రీనీళ! మేలుకో తల్లి!

అఖిల లోకంబులను నాలించి లాలించి
పాలించు దంపతులు బ్రణతు లివె గొనుడూ!

మేలుకో వనమాలి మేలుకో శ్రీకృష్ణ
మేలుకో! శ్రీనీళ మేలుకో తల్లి !

ఇంద్రాది దేవతల నింపుగా కాపాడి
మునుల యోగుల బ్రోచి మోక్ష మిచ్చెడి స్వామి!
వెన్నంటి దుష్టులకు వెతలు గూర్చెవాడ
ఆ పన్నులను గాచు నఖిల లోకేశ్వరా! ॥మేలుకో॥

శోపకాంతలమయ్య గోవింద గోపాల
పూజకై వచ్చి నిలిచితిమి ద్వారమున!
యమునా తరంగిణిని యమలోదకములందు
నీరాడి వచ్చితిమి నీ సేవకై కృష్ణ! ॥మేలుకో॥

ఓ నీళ జగదాంబ ఓలక్ష్మి హరిదాసి!
మేలుకో నిదుర యిక యేలుకోవమ్మా!
నవపుష్పధారణీ! నవమాల్య శోభినీ
హరికీర్తనాలాప ఆలింపు మా వినతి! ॥మేలుకో॥

యమున యొడ్డునజేరి ఆటలను పాటలను
కృష్ణు బూజించెదము! విష్ణు కీర్తించెదము!
ఆలపట్టము మఱియు నద్దమును వే నిచ్చి
మము వేగ పంపవే!మా తల్లి శ్రీహరిని! ॥మేలుకో॥

## (21)

నందగోపకుమార నాథ లోకేశ్వరా!
మేలుకో గోపాల మేలుకోవయ్యా!

భక్తజనవత్సలా! భద్ర జీవేశ్వరా!
మేలుకొను తెలవారె మేలుకోవయ్యా!

నందగోపకుమార నాథ లోకేశ్వరా!
మేలుకో! గోపాల మేలుకోవయ్యా!

బంగారు బిందెలను బొంగిపొరలగ పాలు
నిండు పొదుగులు గలుగు మెండు ధేనువులు గల!
అలనందునకు ముద్దులల్లారు మురిపెమా
వ్రజకాంతలము స్వామి! వందనమ్ములు గొనుము! ॥నం

దుర్జనుల దండించి సజ్జనుల గాపాడ
శాంతి ధర్మము నిలుప! సకలజీవుల గావ!
వైకుంఠ ధామమును వదిలి భూలోకమున
మము గావ వచ్చితివి మాధవా! మాపల్లె! ॥నం

నిగమాగములన్ని నీవు సృజియించితివి
నిగమములచే నైన నీవు దెలియగ లేవు!
శత్రురాజులకు వలె శరణు జొచ్చితిమయ్య
అలరి మా వినతి విను అచ్యుతా పరమాత్మ! ॥నం

నీ చరణములు నమ్మి నిన్ను మదిలో దలచి
నిర్మలోదకములను నీరాడి వచ్చితిమి!
కైవారములు సేయు కాంతలము జీవేశం!
అంజలుల గైకొనుము! ఆదరింపగ లెమ్ము! ॥నం

స్వామి నీదయ యేది? సరసవీక్షణ మేది?
కరుణ మాపై జిలుకు! కాంతలము కృష్ణా!

ఎఱ్ఱదామరలవలె నింపారు గనుదోయి
మాపైని బఱపుమా మాధవా కరుణించి!

స్వామి నీదయ యేది? సరస వీక్షణ మేది?
కరుణమాపై జిలుకు! కాంతలము కృష్ణా!

శత్రురాజులు ఓడి శౌర్యమును గోల్పోయి
నీ గద్దె చుట్టునూ నిలిచియుండిన రీతి!
మానాభిమానములు మమతలను విడనాడి
తరలివచ్చితిమయ్య తగునయ్య యిది నీకు! ॥స్వామి॥

మార్గశీ స్నానమును మానినుల మిదె జేసి
ఆడుచును బాడుచును హరిభజన కీర్తనల!
నీ ద్వారమున నిలుచ నీరజాక్షులమయ్య
అరమోడ్పు గనులతో అల్లనల్లన జూడు! ॥స్వామి॥

సరసిలో బద్మములు ఝుంకారములతోని
ముసురు తుమ్మెదలవలె ముక్త కంఠములతో!
నీ మంధిరము చుట్టు నిలిచినారము దేవ
చల్లనీ చూపులను జల్లు మాపై కరుణ! ॥స్వామి॥

రవి చంద్రకాంతులను తాజిల్లు వీక్షణము
హరియించు బాపములు నార్తి తాపము బాపు!
నీ కృపా కిరణమే! నిఖిల సంపదలకును
తావలము! మోక్ష శ్రీ ద్వారమై విలసిల్లు! ॥స్వామి॥

## (23)

తరలి రాగదవయ్య! దయచేయవే స్వామి!
పాలింపగదవయ్య పరమ పురుషోత్తమా!

దర్శింపవచ్చినా తరుణులము బరమాత్మ!
పరవాద్యముల గోరు వ్రజకాంతలము స్వామి!

తరలి రాగదవయ్య దయచేయవే స్వామి!
పాలింపగదయ్య! పరమ పురుషోత్తమా!

పాలకడలిని శేష పాన్పుపై బవళించు
మధుసూదనా రమ్మ! మా మొఱల నాలింపు!
అల గజేంద్రుని బ్రోచి యాదరించిన రీతి
మాపైని దయజూపు మధుర వీక్షణములను! ॥తరలి॥

సురలు ముని బృందములు స్తుతియింప నీ కీర్తి
జీరితివి రక్కసుని సింహ రూపము దాల్చి!
ప్రహ్లాదు గరుణించి యాహ్లాదమును గూర్చు
సరస వీక్షణములను స్వామి మాపై బఱపు! ॥తరలి॥

వానకాలమునందు వర్షించి గహనమును
గుహయందు నిదురించి గ్రుమ్మరగ మృగరాజు!
జూలు, తనువు విదిల్చి, కాలు తీవి గదల్చి,
గర్జించి వెడలునటు గదులు స్వామీ వేగ! ॥తరలి॥

శిల్ప సౌందర్యముల చెలువొందు బంగారు
రత్నాల గద్దెపై రమణితో గూర్చుండి!
మా వినతు లాలించి మా పూజలను నంది
భాగ్యాలు గురిపింపు భవజలధి దాటింపు! ॥తరలి॥

## (24)

### (మేలుకొనిన స్వామికి మంగళ నీరాజనము)

మంగళము గోవింద! మంగళము గోపాల!
మాధవా వచ్చితిమి మగువలము హారతుల!
        విశ్వరూపుడవనుచు విజ్ఞాన దీపమని
        కల్యాణములు గూర్చు కారుణ్యమూర్తివని!
మంగళము గోవింద! మంగళము గోపాల!
మాధవా! వచ్చితిమి మగువలము హారతుల! ॥మంగళము॥

మున్ను రెండడుగులను భువి దివిని గొలిచితివి!
బలిని బంపివిగద పాతాళ భూములకు!
పల్లవారుణ దివ్య పాద పద్మంబులకు
మంగళం బిదె నీకు మాధవా కరుణింపు! ॥మంగళము॥

హనుమదాదుల గూడి యల లంక దానవుల
భూభారమును దీర్చి పుడమి గాచిన దేవ!
సాధుజన హృదయ శ్రీ సకల జీవేశ్వరా!
మంగళము నీదు భుజ మహనీయ శక్తి కిదె! ॥మంగళము॥

శకట రక్కసు బట్టి చిదిమితివి లీలగా
వత్స రాక్షసు బట్టి వంచితివి ఖేలగా!
వేణువును నూదుచును వ్రేతకాంతల మేను
మఱపించు మాయకిదె మంగళము బరమాత్మ! ॥మంగళము॥

అల యమున నదియొద్దు నాలమందల మేపి
అందాల నొలికించి యమరులను మురిపించి
రాసక్రీడల గోప రమణులను దేలించు
ఆనందమూర్తి కిదె యాత్మాభి వందనము! ॥మంగళము॥

గొడుగువలె వ్రేలితో గోవర్ధనము నెత్తి
గోపకులమును గాచి గోరక్ష జేసితివి!
నీ రూప గుణములకు నీ నామ కోటులకు
మంగళం బిదె నీకు మాధవా గైకొనుము! ॥మంగళ॥

దుష్టులను బరిమార్చి శిష్టులను గాపాడు
అరిభయంకరములై యలరారు నీపైన!
శంఖు చక్రము గదా శార్ఙ్గ ఖడ్గములకును
మంగళము నిదె నీకు మంగళము జయశీల! ॥మంగళ॥

నిరతమును హరిచరణ నీడలందు జరించు
అడుగు దామరలకును అంజలులు ఘటియించు
శిరులిచ్చు శ్రీదేవి శ్రీ నీళసుందరీ!
మంగళం బిదె నీకు మాతల్లి గైకొనుము! ॥మంగళ॥

ద్వారమందున నిలుచు తరుణులను బ్రోతువని
పరవాద్యముల నొసగి భరియింతువని దలచి
కనక పళ్ళెరమందు గర్పూర హారతుల
మంగళంబులు బాడ మాధవా వచ్చితిమి!

మంగళము గోవింద! మంగళము గోపాల!
మాధవా వచ్చితిమి మగువలము హారతుల!

# (25)

## (స్వామిని పరవాద్యము లిమ్మని వేడుట)

అర్థులము జగదీశ అఖిలలము బరమేశ!
అంజలులతో నిలుచు అనుగులము పరమాత్మ!

మా కోర్కెలను దీర్చు మన్నించు విభుడవని
అనురాగ ఖని వనుచు నరసి వచ్చితిమయ్య!

ఒక అమ్మ దేవకీ యుదరమున జనియించి
ఒక అమ్మ యొడియందు నొదిగి పెరిగితివయ్య!
కఠిన చిత్తుని కంసు కష్టాల నెదిరించి
గొల్లలను గొల్లపై గోల జేసితివయ్య! ॥అర్థులము॥

ఆగడంబులు సేయు నసురులకు శిఖివి గద
అర్థులకు భక్తులకు నాప్తుడవు జగదీశ!
పరవాద్యముల నంది పాలింప మా వ్రతము
జలకంబులాడి యిటు జలజాక్ష వచ్చితిమి! ॥అర్థులము॥

మా కోర్కెలను దీర్చి మన్నించి బ్రోచుచో
మహనీయ సంపదల మహి నొప్పెదము స్వామి!
నీ నామ గుణములను నిరతమును స్మరియించి
ఆనంద సంద్రమున నలరుదుము జగదీశ! ॥అర్థులము॥

పతితపావన మాకు బరవాద్యముల నొసగి
వ్రతము బాలింపగా పరమభక్తిని యిమ్మ!
అఖిల లోకమ్ములకు నాత్మేశ్వరుండవని
అరసి వచ్చితిమయ్య యాత్మార్పణము సేయ!

అర్థులము జగదీశ అఖిలలము బరమేశ
అంజలులతో నిలుచు అనుగులము బరమాత్మ!

# (26)

ఈ మార్గళీ వ్రతము నీడేర్పగా వలయు
పరవాద్యములనిచ్చి పాలింపవా స్వామి?

మా పూర్వ వంశజులు మాకు దెలిపిన వన్ని
మా మీద కృపజూపి మాకు దయసేయవా?

ఈ మార్గళీ వ్రతము నీడేర్పగా వలయు
పరవాద్యముల నిచ్చి పాలింపవా స్వామి?

గోక్షీరముల మించు గూర్మి తెలతెల్ల నగు
కులపర్వతము లదురు గురు నాదముల నొప్పు!
పాంచజన్యము బోలు బహుశంఖముల నిమ్ము
పెను నాదములుసేయు ఘనవాద్యముల నిమ్ము! ॥ఈ మార్గళీ॥

బంగారు పళ్ళెముల మంగళంబగు దీప
శృంగారములు మిగుల జెన్నొందు గీతముల!
మంగళాశాసనము మదిబొంగ బఠియించు
హరిదాసులను మాకు నర్పింపు బరమాత్మ! ॥ఈ మార్గళీ॥

దీపమాలికలుంచు దివ్యమగు సెమ్మెలును
బహు రమ్య ధ్వజములును బహు వితానమ్ములును
తులసీదళమ్ములను విలసిల్లు మాలికలు
అలపట్టము నద్దములను దయసేయుమా! ॥ఈ మార్గళీ॥

పరమ కారుణ్య శ్రీ భక్తజనవత్సలా
వట పత్రశాయి! మా వరద ప్రభు లక్ష్మీశ!
మా నోము ఫలియింప మా కోర్కెలీడేర
అవధరింపుము స్వామి ఆలించి కరుణింపు! ॥ఈ మార్గళీ॥

(వ్రతసమాప్తి దినమున కొన్ని కోరిక లడుగుట)

ఆశ్రితుల గాపాడి యాదరించే స్వామి
దుష్టసంఘము నణచి తూలజేసే వాడ!

సీదరిని జేరితిమి నిన్నాశ్రయింటితిమి
జన్మములు సఫలమై ధన్యులైతిమి యిలను!

ఆశ్రితుల గాపాడి యాదరించే స్వామి
దుష్టసంఘము నణచి తూలజేసేవాడ!

కీర్తించి, భజియించి గీతముల స్తుతియించి
పరవాద్యములనంది వ్రత మాచరించితిమి!
వ్రతము ముగిసేవేళ వాసుదేవా కొన్ని
కోరికల మాకిమ్ము గోవింద కరుణించి! ॥ఆశ్రితుల॥

ఆడువారల మని యనాదరము సేయకుము
తప్పులని దలపకుము తరుణులము గద స్వామి।
వ్రజకన్యలము సుమా వ్రతము ముగిసేవేళ
కోరుచుంటిమి కణ్ణ! కోర్కెలను గొన్నిటిని! ॥ఆశ్రితుల॥

కంటెకాసులపేర్లు కనకాంబరము లిమ్ము
నడుము కొడ్డాణమును నళినాక్ష దయసేయి!
కాళ్ళకందియ లిమ్ము కడియాలు మెట్టియలు
చెవుల కమ్మలు చెంప సవరాలు గాజులను! ॥ఆశ్రితుల॥

ఆభరణములు దాల్చి యలరి వచ్చెదమయ్య
ఇట్టి శుభ సమయ మిక నెపుడు వచ్చును స్వామి!
పొంగలి మీగడలు పాయసము భక్ష్యములు
బంతులుగ గూర్చుండి భక్షింతమో స్వామి! ॥ఆశ్రితుల॥

(జన్మజన్మలకు భక్తిని బాంధవ్యమును గోరుట)

చిన్నికృష్ణ! యనుచు నిన్ను చిన్నిపేర బిలిచిన మము
మన్నింపుము మాధవ! మము మగువలమని దయను దలచి

పేరుపెట్టి బిలిచితిమని నేర మెంచ బోకుమయ్య
కోరిన మా కోర్కెలిచ్చి గోవిందా! కరుణింపుము!

చిన్ని కృష్ణ యనుచు నిన్ను చిన్నిపేర బిలిచిన మము
మన్నింపుము మాధవ మము మగువలమని దయను దలచి!

కొండలలో కోనలలో గోవుల మేపుచు దిరుగుచు
వెట్టి గొల్లకులమునందు ప్రేపల్లెను జననమొంది!
మాలో నీ వొకరివిగా మాటమంతి మెసలుచుంట
ఎన్ని నోము లాచరింప యీ భాగ్యము గలిగినదో! ॥చిన్ని॥

మా నోముల పంట వలన మా పున్నెపు ఫలము వలన
మా కొఱకై జననమొంది మాలో నీ వొకరివైతి!
గోపకులమునందు జేరి గోవిందుడవైతి వయ్య
విన్నపముల నాలకించి విరియింపుము నీదు శుభము! ॥చిన్ని॥

ఏ జన్మల బంధనమో! యే జన్మల వాసనయో
వీడని యీ చిరబంధము విడదీయుట వలనుగాదు!
మా చేతను నీ చేతను మఱలింపగ వశముగాదు
జన్మ జన్మ లీ బంధము జత సేయుము శాశ్వతముగ! ॥చిన్ని॥

పరమ పురుష పద్మనాభ! భక్తవత్సలా శ్రీహరి
అజ్ఞానుల మనుగులమూ ఆత్మార్పణమయ్య నీకు!
నిన్ను శరణమని నమ్మిన నీ రజాతులము కృష్ణా!
అన్య మెఱుగమోయి కృష్ణ! ఆదిపురుష విశ్వరూప! ॥చిన్ని॥

మనసు దెలిపిన నీకు మనవి జేయగవలెన?
నీకు దెలియని దేమి? నిస్సమాభ్యధికుడవు!

ఆనంద! అచ్యుతా! అఖిలేశ్వరా! శౌరి!
మనకున్న బంధనము మర్యాద నిలుపుమా!

మనసు దెలిసిన నీకు మనవి జేయగ వలెన?
నీకు దెలియని దేమి నిస్సమాభ్యధికుడవు!

తెలిరేకలకు ముందు తెలవారు జామునను
జలకంబులాడి యిటు జలజాక్ష శౌరి యని!
ఇష్ట సఖియలగూడి నిష్ఠ బూజించుటయు
పరవాద్యములకు నని భ్రమియింపకుము స్వామి! ॥మనసు॥

అడుగు దామరల కిదె! యాత్మార్పణం బనుచు
మధుర భక్తిని గొలిచి మంగళంబులు బాడ!
పుష్పాంజలులతోని పూజలను సల్పుటయు
బరవాద్యములనంద బరమ లక్ష్యముగాదు! ॥మనసు॥

గోప కులమునజేరి గోరక్ష జేసితివి
మమ్ము బాలింపగను మా యందు దిరిగితివి!
మా పూజలను గొనక మాధవా! మానేవు
ఈ బంధనము నిటుల నిలుపగా విన్నపము! ॥మనసు॥

ఏడేడు జన్మములు ఎన్ని యుగములకైన
విడివడని బంధమై ముడులుపడి యుండవలె!
నీ పూజ నీ భక్తి నీ స్మరణ నిలువవలె
రేపటికి మాపటికి యిప్పటికి యెప్పటికి! ॥మనసు॥

(30)

## మంగళాశాసనము

ఈ మార్గశీ వ్రతము నెవరాచరింతురో
ఈ పుణ్యగీతముల నెవరాలపింతురో!
ఆనంద ధాముడగు నఖిలేశు గృపచేత
అఖిలార్థములు బొంది యానందమగు గాత!
ఈ మార్గశీ వ్రతము నెవరాచరింతురో
ఈ పుణ్య గీతముల నెవరాలపింతురో!

వ్రేపల్లెవాడలో గోప కన్నియలంత
పరవాద్యముల నంది భజియించి శ్రీహరిని!
ఏ పూజలను జేసి యేవరము లందిరో
యెఱుగువారికి శుభము లింపుగా సమకూరు!

విల్లిపుత్తూరు నను వెలయు గ్రామమునందు
విష్ణుచిత్తుని తనయ వెలసె తులసీ వనము!
ముప్పదుల కృతులనిదె ముద్దుగా బాడినది
పఠియించు వారలకు బరమ శుభములు గలుగు!

ఈ భక్తి గీతముల నింపుగా బఠియించి
ఆచరించెడివారి కఖిల శుభములు గలుగు
పరమార్థమును గలుగు బావనంబగు భక్తి
ఆనంద మంగళము లలరు శ్రీ హరి కృపను!

హరి చతుర్భుజుడు శ్రీ యఖిలేశు డచ్యుతుడు
భక్తవత్సలుడు శుభ ముక్తి ప్రదాయకుడు!
పరమ ప్రసన్నుడగు బద్మాక్షు దయచేత
మహి ప్రజల కందఱికి మంగళం బగుగాత!

అమ్మ

శ్రీ గోదాదేవి పాడుకున్న మేలుకొలుపు పాటలకు

ఛాయాదీపికలుగా

# మదిలో పూచిన మందారాలు

## ప్రార్థన

ఈ శుభోదయ మందు ఈ ఉదయసంధ్యలో
నేను గోపికనుగా నీ పాట పాడనీ!

వైజయంతీమాల పలనొప్ప దెచ్చితిని
అందుకో శ్రీ కృష్ణ అందాల వనమాల!

ఈ శుభోదయమందు ఈ ఉదయ సంధ్యలో
నేను గోపికనుగా నీ పాట పాడనీ!

మార్గశీమాసమిది మధుర దృశ్యాలతో
పరవశించినదోయి ప్రకృతి యందాలతో!
నా గొంతులో పాట నవనీత! మధురముగ
నాట్యమాడుచునుండె నవభావముల తోని! ॥ఈ శుభో॥

చెలులతో వచ్చితిని చిందినా భక్తితో
మధుర గీతాలతో మాధవా బాడుచును!
నీ యాలయమునందు నిలిచితిని భక్తితో
ద్వారబంధము దాటి దర్శనం బీవోయి! ॥ఈ శుభో॥

ఏనాటి భక్తియిది! యేనాటి గీతమిది
ఎలుగెత్తి బిలిచినా యేనాటి పిలుపులివి!
పరుగెత్తి రావోయి బాడుచూ మురళినీ
దాసినగు నా బ్రతుకు దరిజేర్ప రావోయి! ॥ఈ శుభో॥

## కుంకుమలు విరబూసె!

కుంకుమలు విరబూసె కుదురుగా దూర్పుదెస
విష్ణు పూజకు రమ్ము వేగముగ చెలియా!

చెలులతో వచ్చితిని చేరి నీ ద్వారమున
పిలుచుచుంటిని సఖీ! ప్రియామార రమ్మనుచు

కుంకుమలు విరబూసె కుదురుగా దూర్పుదెస
విష్ణుపూజకు రమ్ము వేగమున చెలియా!

యమునా తరంగముల నమల జలకము లాడి
అందాల కృష్ణునీ యలరి పూజింతమే!
మనసులో గోరికను మర్మముగ తెలుపుదము
శీలవ్రతుడగు బతిని సిరుల నిమ్మనుచునూ! ॥కుంకుమలు॥

వైజయింతిని గూర్చి వరుసగా కన్యలము
ఆలయంబున కేగి యల కృష్ణుకర్పించి!
లయతాళ రాగాల లలితగీతాలతో
ఆడిబాడుదము సఖి! యల కృష్ణు కృపగలుగ! కుంకుమలు॥

నెమలిపింఛముతోని నెమ్మొగము గలవాని
అలగోపికల మనసు హరియించినా వాని
ఆలమందల మేపు యాటలాడెడు వాని
మధురగీతాలతో మనసార బాడుదము!

కుంకుమలు విరబూసె గుదురుగా దూర్పుదెస
విష్ణుపూజకు రమ్ము వేగముగ చెలియా!

## తెలవారుచుండెనే !

తెలవారుచుండెనే చెలి వేగ రాగదే!
విష్ణుపూజను సేయ వే లేచిరమ్మా!

కుక్కురోకో యనుచు కోళ్ళెపుడో కూసినవి.
ఉదయసంధ్యలు మొలిచి యుదయించుచుండె రవి!

తెలవారుచుండెనే చెలి వేగ రాగదే!
విష్ణుపూజను సేయ వే లేచిరమ్మా!

విందు స్నానముజేసి నీరాజనములతో
వైజయంతిని గూర్చి వరుసగా నందఱము
భక్తి భావముతోని పరవశంబగుచునూ
విష్ణుమందిరమునకు వేగ బోదము చెలీ! ॥తెలవారు॥

పూలతో బూజించి పురుషోత్తముని మనము
దివ్యగానముతోని దిశలన్ని ధ్వనియింప
మధురగీతములతో మనసులోనీమాట
విన్నవింతము చెలీ విశదముగ కృష్ణునకు! ॥తెలవారు॥

మురళి వూదుమటంచు ముద్దుగా నడుగుదము
కోరికను దీర్పుమని కొసరి మన మడుగుదము
అల గోపికలమనుచు నార్తితో దెలుపుదము
మంగళంబులు గూర్పు మాధవుని యడుగుదము!

తెలవారుచుండెనే చెలి వేగ రాగదే!
విష్ణు పూజనుసేయ వే లేచిరమ్మా!

ఇలబాఱు సెలయేఱు నల యమునగా దలచి
జలకంబులాడుచును చెలియ ప్రతిదినమూ!

విమలమగు భక్తితో విష్ణుదేవుని మనము
పూజించుచుంటిమే పొలతి యిష్టముగా!

ఇలబాఱు సెలయేఱు నల యమునగా దలచి
జలకంబు లాడుచును చెలియ ప్రతిదినమూ!

ఆలయంబున కేగి యతిభక్తి తో తులసు
కృష్ణ పూజించితిమి విష్ణు నర్చించితిమి!
లలితగీతములతో లాలిత్యమొప్పగా
ఆడిపాడితిమి గదె! యచ్చరలవలె మనము! ॥ఇలబా॥

దుష్టులను హరియించి శిష్టులను గాపాడ
అవతారమెత్తునే యతడు యుగయుగమందు!
ధర్మ సంస్థాపనకు దానె స్వయముగ బూను
పూజించువారలకు బుణ్యఫలముల నొసగు! ॥ఇలబా॥

పదిరోజులాయెనే పడతి వ్రతమును సేయ
భక్తితో జేసితిమి! పరమపావను బూజ!
నెలపూర్తి గావలెను నెలత మదిలో దలపు
సగములో విరమింప దగునటే యీ వ్రతము?

ఇలబాఱు సెలయేఱు నల యమునగా దలచి
జలకంబు లాడుచును చెలియ ప్రతిదినమూ!

# చెలులంత వచ్చిరే!

చెలులంత వచ్చిరే చేరి నిను బిలువగా
ఇకనైన రావమ్మ యింతిరో లేచీ!

ఇంత నిద్దురయేల?కాంతరో కనుదెఱచి
కదిలి రావమ్మ యిక కమనీయ భక్తితో!

చెలులంత వచ్చిరే చేరి నిను బిలువగా
ఇకనైన రావమ్మ యింతిరో లేచీ!

మార్గళీ వ్రతమునూ మఱి భక్తిజేయగా
ప్రతిన బూనితిమి గదె! పద్మాక్షిరో మనము!
ద్వారబంధము దెఱచి త్వరితముగ రావమ్మ
తెలవార వచ్చెనే చెలియ సంజలు దొలికె!

నీ ద్వారబంధమున నిలిచిరే చెలులంత
నిను బిలుచుచుండిరే నీరజాక్షి రావె!
వ్రజ భామలకు వోలె వన్నెలను జిందుచును
ఆడేటి పాడేటి యతివలందఱు గనుము!

సకల సన్మంగళంబులు గలుగునే చెలీ!
మార్గళీ వ్రతమునూ మఱి మనము సేయగా!
అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన
విష్ణుపూజను సేయ విమల జలకములాడ!

చెలులంత వచ్చిరే చేరి నిను బిలువగా
ఇకనైన రావమ్మ యింతిరో లేచీ!

కలువ కన్నులు తెఱచి కాంతరో రావమ్మ
తెలిరేక లవె జూడు దెరలెత్తుచున్నా!

హరిపూజ సేయగా నాలస్యమేలనే?
తరుణి జలకమ్ములాడ! దగ వేగ రాగదే!

కలువ కన్నులు తెఱచి కాంతరో రావమ్మ
తెలిరేక లవె జూడు దెరలెత్తుచున్నా!

రంగవల్లులు దీర్చి రమణులందరు గూడ
గొబ్బియలు పెట్టిరే కోమలాంగీ గనుము!
కుంకుమలు దీర్చిరే కూర్మి పసుపులతోని
ఇంతి పూరేకలను నింపి జల్లిరి భక్తి! ॥కలువ॥

తండ్రి యంకమునందు దగకూరుచు గూర్చొనగ
సవతి తల్లి సురుచి తగ బలుక నా ధ్రువుడు
హరిని బూజించి యా యయిదేండ్ల బాలుడును
ప్రథమ పదమును బొందె పరమేశు కృప జేత! ॥కలువ॥

తాళ మృదంగాల తగురీతి భక్తిని
పరమేశు నచ్యుతుని బాడుచున్నవి పక్షి!
నీ చెవిని సోకదటె నీలి కన్నులదాన
కనుదెఱచి రావమ్మ కమలాక్షి బూజింప!

కలువకన్నులు తెఱచి కాంతరో రావమ్మ
తెలిరేక లవె జూడు! దెరలెత్తుచున్నా!

రాజీవనేత్రి యిక రమ్మ జలకములాడ
భువనేశ్వరుని బూజ పొలుపుగా సేయా!

జన్మ జన్మల నాటి కల్మషము బాయగా
చిన్ని కృష్ణుని గొలిచి సిరుల నందుద మమ్మ!

రాజీవనేత్రి యిక రమ్మ జలకములాడ
భువనేశ్వరుని బూజ పొలుపుగా సేయా!

పంజరములో జిలుక పలుకులను వినవమ్మ
రామ రామా యనుచు రవలు సేయుచు నుండె!
గూటిలోని గువ్వ కువకువలు వినవమ్మ
పాలపిట్టల గనుమ్ము పచ్చని కొమ్మల పైని ॥రాజీవ॥

సురల గాచుటకునై సురుచిరంబుగ విష్ణు
బలిని మూడడుగులను బన్నుగా యాచించె!
పాతాళమున కంపె ప్రభువుగా నటజేసె
ఆర్తులను రక్షించు అఖిలేశ్వరుడు గదా॥ ॥రాజీవ॥

మార్గళి స్నానమును మరిజేసి కన్యలను
హరికీర్తనావళిని యలరి పాడుదమమ్మ!
ఆలయంబున విష్ణు నల్లరి పూజలు జేసి
వ్రతఫలితములను చెలి ప్రీతిగ పొందుదమమ్మ!

రాజీవనేత్రి యిక రమ్మ జలకములాడ
భువనేశ్వరుని బూజ పొలుపుగా సేయా!

## పసుపు కుంకుమలతో!

పసుపు కుంకుమలతో బంగారు వన్నెలను
ఉదయ సంధ్యల బాల యుయ్యాల లూగే!

వెన్నెలల ముసుగుతో విమలచంద్రుడు గూడ
పరువెత్తి పోయెనే పడమటి దిక్కునకు!

పసుపు కుంకుమలతో బంగారు వన్నెలను
ఉదయ సంధ్యల బాల యుయ్యాల లూగే!

రావేమి? తెలవారె! రమ్యముగ జూడు మదె
ఆరుద్ర చుక్కయును నస్తమించుచు నుండె!
సప్త ఋషులునుగూడ సతి యరుంధతితోని
గగన మధ్యమునందు గలికి నిలిచిరి గనుము! ॥పసుపు

మను దిన్న వాడనుచు మఱి యశోదమ్మయును
నోరు దెరువ మటంచు గారవమ్మున బలుక!
భువన భాండములన్ని పొలుపుగా జూపించె
ఆ చిన్ని కృష్ణుడే యాచిన్ని బొజ్జలో! ॥పసుపు

అట్టి కృష్ణుని గొలువ యాలస్యమేలనే?
అలరి పూజింతమే యాలయంబున కఱిగి!
మధుర గీతములతో మాల్యముల నర్పించి
సిరులందుదము చెలీ చిన్నికృష్ణుని దయను!

పసుపు కుంకుమలతో బంగారు వన్నెలను
ఉదయసంధ్యల బాల యుయ్యాల లూగే!

## సంజ పూలవె విరిసె!

సంజ పూలవె విరిసె చక్కనీ తళుకులను
తూర్పుదెస గను మఖల! తోరంపు కాంతులను
పద్మాక్షి పూజింప పడతి జాగేలనే
జలకంబు లాడగా చెలియ వే రాగదే!

సంజపూలవె విరిసె చక్కనీ తళుకులను
తూర్పుదెస గను మఖల తోరంపు కాంతులను

చైతన్య ధ్వనులతో చెలియ జగమంతయును
మధుర సుస్వనములను మానినీ! తొలికినది!
పశుపక్షులును గూడ బరమ సంతోషమున
బరుగు లెత్తుచు నుండె బద్మాక్షి కనుగొనవె! ॥సంజ॥

మధురాక్షరములతో మాధవుని గీర్తింప
నల్లుచుంటివి యేమొ! అందాలగీతికను!
నెమిలి పురి విప్పినటు నెలత నీలో నీవె!
పాడుకొనుచుంటివా పద్మాక్షి గీతమును! ॥సంజ॥

కిన్నెరను దెచ్చితిని కీర్తనలు బాడగా
మ్రోగింతునే చెలీ! మోదముగ పాడగా!
ఆనదీ తరగలను నటుదేలి యిటుదేలి
కోమలీ పాడవలె! క్రొంగ్రొత్త గీతమును!

సంజపూలవె విరిసె చక్కనీ తళుకులను
తోరంపు కాంతులను దూర్పుదెస గనుమా!

## తొలిసంజ కాంతులవె !

తొలిసంజ కాంతులవె! తొలుకాడె తూర్పుదెస
నీరజాక్షీ! యిటుల నిదురతో దగునా?

మబ్బు నిద్దురయందు మసలుచుంటివి సఖీ!
పంకజాక్షుని పూజ జరగ జేయగ రావె!

తొలిసంజ కాంతులవె! తొలుకాడె తూర్పుదెస
నీరజాక్షీ! యిటుల నిదురతో దగునా?

పదిమందిలో నీవు పలుచనై పోయెదవు
నిదుర యూర్మిళ వనుచు నీ చెలులు పలుకుదురు!
సరగునా రాగదవె సరసిజాక్షుని గొలువ
జలకమ్ము లాడగా జనుదెమ్ము లేలేచి! ||తొలిసంజ||

ముద్దుగా గోపికల మురిపెమ్ము దీర్చెనే
రాసకేళిని గూడి రమ్య నాట్యములతో
మురళి పాటనుబాడి మురిపెములు జిందగా
మధురముగ గోపికల మానసము హరియించె! ||తొలిసం||

కఠిన వాక్యములాడ కఱిగి చిన్నబోకుమా!
నెలవంక గాబోకు నెలతరో కోపమున!
పద్మాక్షు బూజింప ప్రతిన బూనితిమిగద!
రావె జలకము లాడ రమణిరో తెలవారె!

తొలిసంజ కాంతులవె! తొలుకాడె తూర్పు దెస
నీరజాక్షీ యిటుల నిదురతో దగున్నా?

## కళ్యాణ కుంకుమలు!

కళ్యాణ కుంకుమలు గగనమంతా విరిసె
జనులంత మేల్కొనిరి చాన! వే రావే!

చెలులమంతా మేము జేరితిమి వాకిటను
పిలుచుచుంటిమి సఖీ ప్రేమ మీరగ నిన్ను!

కళ్యాణ కుంకుమలు గగనమంతా విరిసె
జనులంత మేల్కొనిరి చాన! వే రావే! ॥కళ్యాణ॥

మార్గశీ మాసమిది మఱి సగము గడిచినది
మధ్యలో నీవిటుల మారాము జేయకే!
తగునటే నీవిటుల తగని నిదురను బోవ?
చెలియరో! హరిపూజ చెలులతో జేయకను! ॥కళ్యాణ॥

చెలులందఱును వచ్చి జేరి నీవాకిటను
గుంపుగా జేరి నిను గోరి పిలుచుచునుండ!
సిగ్గయిన లేదటే చెలి! నిదుర బోవగా
వీధివారందఱును వింతగా గనుచుండ! ॥కళ్యాణ॥

మధురాక్షి వినగదే! మామంచి మాటలను
విష్ణుపూజకు రమ్మ! విమల గీతముతోని!
నదిని జలకములాడి నవనీతు బూజించి
వ్రత నియమముల నన్ని వరుస బాలింతమే!

కళ్యాణ కుంకుమలు గగనమంతా విరిసె
జనులంత మేల్కొనిరి చాన వే రావే!

## ఆట పట్టింపకే!

ఆట పట్టింపకే యతివ చెలులందఱిని
దొంగ నిద్దురతోని దొరసాని యిక లెమ్ము!

కైశికీ రాగాన కమలనాభుని గీతి!
మధురముగ బాడితిమి మాధవుని దలచుచును!

ఆట పట్టింపకే యతివ చెలులందఱిని
దొంగనిద్దురతోని దొరసాని యిక లెమ్ము!

అరుణిమలు జిందినటు ఆకాశమంతయును
బుక్కాయి కాంతులను పులకరించెను చెలీ!
కలువలవె ముకుళించె కమలములు వికసించె
కాంతులను మాసినవి కమనీయ తారకల!

అచ్యుతుని మాధవుని యరవింద నేత్రునీ
కరినిగాచినవాని కమనీయ గాత్రునీ!
నోము మఱచీ యిటుల నేమమును విడనాడి
నిదురబోవుట తగున? నీకు దగునే చెలియ!

మార్గశీ నెలయంత మధురముగ కన్నెలము
వ్రతము బూనితిమి గదె! వయ్యారి నెలవంక!
గడుసు దానా యింక కదిలిరమ్మా వేగ
తెలవారుటకు ముందు పొలతి జలకములాడ

ఆట పట్టింపకే యతివ చెలులందఱిని
దొంగ నిద్దురతోని దోబూచు లాడకే!

## నెలవంక బాలునీ!

నెలవంక బాలునీ చిఱునవ్వు కాంతిలా
ఉదయాద్రిపై దోచె యువిద కుంకుమలూ

బాలగోపాలునీ భక్తితో బూజింప
జలకంబు లాడగా జలజాక్షి రాగదవె!

నెలవంక బాలునీ చిఱునవ్వు కాంతిలా
ఉదయాద్రిపై దోచె యువిద కుంకుమలూ!

నింగిలో బయనించు కొంగబారుల గనుము
సింధూర కాంతులను చిత్రముగ కాన్పించె!
గరిక పూవులు విరిసె కమనీయ కాంతులను
మంచు బిందువులదే మంచి ముత్యాలుగా!

వ్రత నియమములు దెలియు వన్నెలాడీ నీకు
జాగేలనే నీకు చరచరా రమ్మికను!
చెలులంత గుమిగూడి చేరి నీ ద్వారమున
హరి నామ కీర్తనల యాలపించుచు నుండె!

కన్నెపిల్లలమంత కలసి జేసెడి వ్రతము
మన్నించునే చెలీ! మాధవుడు దయజూపి!
తలుపు తెఱచీ రావె తంబురను మీటుచును
రమ్యముగ బాడుచును రమణీయ హరిగీతి!

నెలవంక బాలునీ చిఱునవ్వు కాంతిలా
ఉదయాద్రిపై దోచె యువిద కుంకుమలూ!

## కమనీయ కుంకుమలు

కమనీయ కుంకుమలు కాంత! ప్రకృతి మాత
అరబోసినదమ్మ యలతి తూర్పుననూ!

అలసిపోతిమి చెలియ యలరి నిను పిలుచుచును
గొంతు బొంగురు వోయె కోమలీ రాగదే

కమనీయ కుంకుమలు కాంత ప్రకతి మాత
అరబోసినదమ్మ! యలతి తూర్పుననూ!

నీటి పక్షుల గనుము నీలక్షుణ తేలుచును
ఆటలాడుచునుండె యలరి మృదు ధ్వనులతో!
వికసించు కమలముల విమల మధువులగ్రోల
చనుదెంచుచున్నవే సఖియ తుమ్మెదలవిగో!

వ్రత మహిమ దెలియదా పరుస దప్పితివేమి?
మధ్యలో మానుటిది మర్యాద నీ కగున
మగువరో యికనైన మమ్ముజేరగా రమ్మ
మాధవుని బూజింప మంగళంబులు బాడ!

ఆ విశ్వరూపునీ యా జగద్రక్షకుని
అలరు యశోదమ్మ అంధాల బిడ్డనీ
పూజింప రాగదే పుత్తడీ సుఖమంత
జలకంబు లాడగా జాగేలనే చెలీ!

కమనీయ కుంకుమలు కాంత ప్రకృతిమాత
అరబోసినదమ్మ యలరి తూర్పుననూ!



మధి పూజిత

# తెల్లవారుచునుండె!

తెల్లవారుచునుండె పల్లవిని బాడుతూ
బంగారు బొమ్మరో పడతి వే రావే!

హరిభక్తులదె గనుము నరుగుచుండిరి నదికి
కమనీయ కలశముల కాంత జలముల కొఱకు!

తెల్లవారుచు నుండె పల్లవిని బాడుతూ
బంగారు బొమ్మరో పడతి వే రావే!

ఉదయాద్రిపై గనుము విలసిల్లె యరుణిమలు
కనకాంబరముతోని కదిలేటి కన్యలా!
నిదుర లేచీ రమ్మ నిర్మ లోదకములను
స్నానమాడుద మమ్మ సఖియ వే రావమ్మ!

ఆ పరంధాముని యాలోక రక్షకుని
మనసార బూజింప మన్నించు విన్నపము
మాధవుని కృప వలన మహనీయ సౌఖ్యముల
అందగలమే మనము అందాల తారరో!

మార్గశీ వ్రతమునూ మఱి పూర్తి సేయుదము
మది భక్తి జిందగా మగువ పూజింతమే!
పరవాద్యములతోవి భక్తితో పూజింప
ఇహము పరములు నిచ్చు నింపుగా మాధవుడు!

తెల్లవారుచునుండె పల్లవిని బాడుతూ
బంగారు బొమ్మరో పడతి వే రావే!

## ఎట జూడలేదమ్మ !

ఎట జూడలేదమ్మ ! యీవింత నిదురనూ
చెలులంత వచ్చిరే! చెలియ! నిను బిలువా!

కనుదెఱచి రావమ్మ ! కమలాయ తాక్షిరో!
హరిని పూజింపగా నలస నిద్దుర యేల?

ఎట జూడలేదమ్మ! యీవింత నిదురనూ!
చెలులంత వచ్చిరే చెలియ నిను బిలువా!

తెల్లవారులు మేము జాగరము జేసితిమి
రామకథ నాటకము రమణి! జూచితి మిచట!
రావణుని వధియుంచి రమణి సీతను దెచ్చి
పట్టంబు గట్టుకొని బ్రజనేలె రాముడూ!

నీవు వచ్చెద వనుచు నిలిచి జూచితిమమ్మ
నీ వేల వచ్చెదవు నిదురలో మునిగితివి!
చూచినా రామకథ సురుచిరంబుగ నీకు
పూదండ గ్రుచ్చినటు బొలుపుగా దెలిపెదము!

కల గాంచుచుంటివో! కలికి! ముద్దులగుమ్మ!
కనిన కల యది యేమొ! కాంత! తెలుపవె వచ్చి!
జలకంబులాడగా జలజాక్షు బూజింప
యరుగు చుంటిమి! చెలీ! యుటులె యుండుము గలను!

ఎట జూడలేదమ్మ! యీవింత నిదురనూ!
చెలులంత వచ్చిరే! చెలియ నిను బిలువా!

## రంగు రంగుల పూలు

రంగు రంగుల పూలు! రమణి! వనవీధిలో
విరిసినటు విరిసెనే! విమల సంధ్యలు దూర్పు!

కన్నె యిక రావమ్మ కమలాక్షి బూజింప
చెలులంత వచ్చితిమి! జేరి నిన్ను బిలువగా!

రంగు రంగుల పూలు! రమణి! వనవీధిలో
విరిసినటు విరిసెనే! విమల సంధ్యలు దూర్పు!

తెలవార కుండగనె చెలియ! జలకములాడి
విష్ణు పూజింపవలె విమల గీతములతో!
ఆ మాట మఱచితివి! యతివ! నిద్దుర మునిగి!
కలలలో దేలితివి! కలకంఠి యికరావె! ॥రంగు రంగుల॥

ఇహ పరంబుల నిచ్చు నీశ్వరుని వ్రతమిదే!
కర్మబంధములన్ని కడకు దొలగును చెలియ!
కామితార్థము లిచ్చు కమనీయ వ్రతమిదే!
ఊరు వాడకు కలుగు నున్నతంబగు దీప్తి! ॥రంగు రంగుల॥

పాడుచూ బోవుదము పద్మనాభుని గీతి
ఆడుచూ బోవుదము నల కృష్ణు గీతికను!
మధుర జలకము లాడి మాధవుని సేవింప
హరి మందిరంబునకు నరుగుదము ప్రియసఖియ!

రంగు రంగుల పూలు రమణి! వనవీధిలో
విరిసినటు విరిసెనే విమల సంధ్యలు దూర్పు!

## విమల కుంకుమ లవిగో !

విమల కుంకుమ లవిగో! విరిసినవి తూర్పుదెస
సారసాక్షుని గొలువ సఖియ వే రావే!

చెట్టు కొమ్మలపైని జెలగె పక్షుల ధ్వనులు
పట్టె మంచము నుండి పడతి వే లేవే!

విమల కుంకుమ లవిగో!విరిసినవి తూర్పుదెస!
సారసాక్షుని గొలువ సఖియ! వే రావే!

ఆలమందల గనుము నలరుచును గుంపుగా
మంచు బచ్చిక మేయ మరి పోవుచున్నవే!
అల విష్ణుపూజకై యాలస్య మేలనే?
అలస నిదురను మాని యతివ! వే రాగదే!

వెన్నముద్దల దినుచు వేడుకను గోపికల
మనసు దోచినవాని మాధవుని బూజింప
సకల శుభముల మనము చానరో! బొందుదము
మనసు గోరికలన్ని మాధవుని యడుగుదము!

పొగ మంచునకు వెఱచి పొలతి వచ్చుటలేదొ!
చల్లనీ నీటితో స్నానమారుట భయమొ!
భయపడుచు నుంటివో! బాధపడు చుంటివో!
హంసనడకల దాన యతివేగ రాగదే!

విమల కుంకుమ లవిగో! విరిసినవి తూర్పుదెస
సారసాక్షుని గొలువ! సఖియ! వే రావే!

## దొంగ నిద్దుర యేమొ!

దొంగ నిద్దుర యేమొ! దొరసాని రావమ్మ!
అందాలు జిందుచును నలరు గోపికగా!

జలకంబు లాడగా జలజాక్షు బూజింప
చెలులంత వచ్చిరే! శీలవతి రాగదే!

దొంగనిద్దుర యేమొ! దొరసాని రావమ్మ!
అందాలు చిందుచును లలరు గోపికగా!

విరిసినా పద్మముల విమల పత్రములపై
చిఱుచేప లవె జూడు జిందు లాడుచునుండె!
తేనెలను ద్రావుటకు దీరుగా తుమ్మెదలు
దండుగా వచ్చినవి! దర్శింపవే చెలి! ॥దొంగనిద్దుర॥

తడుణిరో! రావమ్మ! దగ తెల్లవారెనే
అరుణ కాంతులు విరిసె! యందాల తూర్పుదెస!
దేవదేవుని గొలిచి దీక్షలను బూరించి
పరమ సుఖములనంద బడతి! వే రావమ్మ! ॥దొంగనిద్దుర॥

అల గోపకాంతలకు నలత దీర్చినవాడు
ఆ గజేంద్రుని కపుడు నార్తి బాపినవాడు!
ప్రేమతో పిలిచేటి పిలుపులను వినువాడు!
అల కృష్ణు బూజింప యతివ రావే వేగ!

దొంగనిద్దుర యేమొ! దొరసాని రావమ్మ!
అందాలు జిందుచూ నలరు గోపికగా!

# పగడాల దీపాలు

పగడాల దీపాలు పడతి వెలిగిన యటుల
తోరంపుకాంతులను తూర్పు కనిపించే!

రావమ్మ యికనైన రమణి తెలతెలవారె
పక్షులవె! కలకలము బరగ జేయుచ నుండె!

పగడాల దీపాలు పడతి వెలిగిన యటుల
తోరంపు కాంతులను తూర్పు కనిపించే!

వెన్నెలా కాంతులును వెలుగు తారలు గూడ
వన్నె తరిగినవి చెలి! యొరిగె పశ్చిమ దిశను!
కలికి శ్రీ గంధమును కల్యాణ కుంకుమలు
కలిసినటు లుండెనే కమనీయ పూర్వదిశ! ॥పగడ

పిల్లనా గ్రోవినీ యల్లనా బాడుచును
జనుచున్న బాలకుల సఖియజూడగ లేవె!
చల్ల జేయుచునున్న గొల్ల భామల రవళి
కవ్వముల మ్రోతలా సవ్వడులు వినరావ? ॥పగడా

తెల్లవారక ముందు జేయవలె హరిపూజ
జలకంబు లాడవలె జలజాక్షి నదియందు!
పాడవలె హరిభక్తి పాటలను మధురముగ
చిరసౌఖ్యముల నంద చెలువ వే రాగదే!

పగడాల దీపాలు పడతి వెలిగిన యటుల
తోరంపు కాంతులను తూర్పు కనిపించే!

ఇందీ వరాక్షిరో యికనైన రావమ్మ
గాఢ నిదురను మాను కలికి తెలవారే!

సంధ్యారుణ ప్రభలు సరిదూగ తూర్పుదెస
కనులు దెఱచి రావె కమలాక్షి పూజకై!

ఇందీవరాక్షిరో! యికనైన రావమ్మ
గాఢ నిదురను మాను కలికి తెలవారే!

గోరింకలను జూడు గుంపుగా నిటువచ్చి
మల్లి పందిరిపైని మధురముగ ప్రాలినవి!
ఒడిపిల్లలకు వోలె బలుకుచును గువ్వలవె
గోల జేయుచునుండె గుంపుగా తరువులను ॥ఇందీవ॥

అమృత మథనము నందు నా మందరము గూల
కూర్మావతారమున కుదురుగా నెత్తెనట!
మోహినీ రూపాన ముసిముసీ నవ్వులను
సుధను బంచెను నాడు సురలు మోదము నంద! ॥ఇందీవ॥

చిగురాకు పెదవులను జిందుచూ హరిగీతి
మా ముందు నడువవే మధురవాణీ నీవు!
లయకాళ గతులతో లాలిత్య మొప్పగా
బాడుచును బోవుదము పంకజాక్షీ మనము!

ఇందీవరాక్షిరో యికనైన రావమ్మ
గాఢ నిదురను మాను కలికి తెలవారే!

## నీకు నీవే సాటి!

నీకు నీవే సాటి నెఱజాణ పాటలను
ఆలపింపగ రావె యల వీణ బాడినటు!

గొంతెత్తి తీయగా కోకిలకు వలె బాడి
మము దేల్పవే చెలి! మాధవుని భక్తితో!

నీకు నీవే సాటి నెఱజాణ పాటలను
ఆలపింపగ రావె యల వీణ బాడినటు!

ఇహ పరంబుల నిచ్చు నిందీవరాక్షునీ
ఈ ధనుర్మాసమున నింపుగా బూజింప!
వ్రతముగద! నా తల్లి వన్నెలాడీ మఱచి
నిదురబోవుట దగున నీరజాక్షీ రమ్మ!

కాంక్షదీర్చెడి వాడు కరుణామయుడు నతడు
వెతలనన్ని దీర్చు జతగాడు గాదటే?
పేదయైన కుచేలు పెద్ద జేసిన వాడు
అల ద్రౌపదికి జీర యందించినావాడు!

నిదుర జాలించి యిక నీరజాక్షిరావె!
లలితగీతాలతో లావణ్య మొలుకుతూ!
మాధవుని గుడియందు మధురగీతాలతో
ఆడి పాడుద మమ్మ! యానంద మూర్తినీ!

నీకు నీవే సాటి నెఱజాణ పాటలను
ఆలపింపగ రావె! యల వీణ బాడినటు!

## పెరటిలో పూలన్ని !

పెరటిలో పూలన్ని విరిసినవి కనుగొనవె
మత్స్యకంటీ రావె మగువ తెలవారే!

కన్నెలందఱము నిట గలతపడుచుండగా
నిదురవోవుట దగున? నీరజాక్షి రావె!

పెరటిలో పూలన్ని విరిసినవి కనుగొనవె
మత్స్యకంటీ రావె మగువ తెలవారే!

గూళ్ళలో బక్షులవె కువకువలతో గూడి
నిదుర లేచిన వపుడె నిలిచె కొమ్మలపైని!
ఆహారమునకునై నటు దూర దూరముల
బయనించుచున్నవే పద్మాక్షి గుంపుగా! ॥పెరటిలో॥

అంబరీషుని వ్రతము నాదరమునను గాచి
దుర్వాసు నదిలించి దురితములు వోవగా!
చక్రాయుధము బంపి సకలమును గాపాడె
ఆ గోపబాలునీ యలరి పూజింతమే! ॥పెరటిలో॥

రాణి! యిక లేవవే రమణీయముగ మమ్ము
బాలింపవే చెలీ బరగ యెదుటను నిలిచి
మాధవుని గీతముల మమ్ము దేలింపుచును
జలకంబు లాడగా జనుదెమ్ము మధుబాల!

పెరటిలో పూలన్ని విరిసినవి కనుగొనవె
మత్స్యకంటీ రావె మగువ తెలవారే!

## కిన్నెరకు వలె నీవు!

కిన్నెరకు వలె నీవు కీర్తనలు బాడెదవు!
గంధర్వ కన్యగా గానమును జేసి!

నీవు లేకుండగా నెఱజాణ! మే మెటుల
హరిని బూజింతుమే? యమల జలకము లాడి?

కిన్నెరకు వలె నీవు కీర్తనలు బాడెదవు!
గంధర్వ కన్యగా గానమును జేసి!

కిరవాణీ! లెమ్మ! కీర్తింప శ్రీహరిని
లలిత గీతములతో లాలిత్య మొప్పగా
కరుణతో బ్రోచునే కమలాయతాక్షిరో
మురళి మన కిచ్చునే ముద్దుగుమ్మా రావె ॥కిన్నెరకు

హరిదాసు లదె గనుము! నపుడె స్నానముజేసి
జలకలశములతోని జనుదెంచు చున్నారు!
పంచసూక్తంబులను బఠియించు చును వారు
హరి మందిరమున కదే! యరుగుచుండిరి సఖి! ॥కిన్నెరకు

అలస నిదురను మునిగి యటు దేలుచుంటివి!
ఎచట కొంటివి చెలియ? యెటు దాచి యుంచితివి?
ఈ శుభోదయ వేళ నిటుల నిదురించుటలు
తగునటే? యిక రావె తరుణీ జలకములాడ!

కిన్నెరకు వలె నీవు కీర్తనలు బాడెదవు!
గంధర్వ కన్యగా గానమును జేసి!

## విష్ణుపూజను సేయ!

విష్ణుపూజను సేయ విమలమగు భక్తితో
గోవిందు నామముల గూర్చి పాడుదమూ!

తెలతెల్లవారెనే దీరుగా రావమ్మ
కుంకుమలు ధరియించె పొంకముగ తూర్పుదెస!

విష్ణుపూజను సేయ విమలమగు భక్తితో
గోవిందు నామమును గూర్మి పాడుదమూ!

కలిసి పోవుదమమ్మ కమనీయ సరసునకు
మధురగీతములతో మాధవుని దలచుచును!
జలకంబులాడి యా దేవదేవుని మనము
పూలతో బూజించి పులకింతమే చెలీ ॥విష్ణు॥

మత్తునంటివి గదే! వన్నెలాడీ వేగ!
తెల్లవారకముందు దెలిరేకలకు ముందు
కలలు గనుచుంటివా? కలికి యిటు దెలవార
ఇకనైన రావమ్మ! యీశ్వరుని బూజింప! ॥విష్ణు॥

చిలుక గోరింకలను చెలియరో! కనుగొనుము!
ధ్వనులు జేయుచునుండె ద్వారబంధములందు
లేచి రావమ్మ! యిక లీలగా మాధవుని
మంగళంబులు పాడి మఱి పూజసేయగా!

విష్ణుపూజను సేయ విమలమగు భక్తితో
గోవిందు నామముల గూర్మి పాడుదమూ!

## ఎటు జూడ లేదమ్మ!

ఎటు జూడలేదమ్మ! యీ వింత నిదురనూ!
చెలులంత వచ్చిరే! చేటి నిను బిలువ!

కను దెఱచి రావమ్మ! కమలాయతాక్షిరో!
హరిని బూజింపగా నలస నిద్దుర యేల?

ఎటుజూడలేదమ్మ! యీ వింత నిదురనూ!
చెలులంత వచ్చిరే! చేటి నిను బిలువా!

తెలవార్లు మే మిచట జాగరము జేసితిమి
రామకథ నాటకము రమణి జూచితిమిమ్మ!
రావణుని వధియించి రమణి సీతను దెచ్చి
పట్టంబు గట్టుకొని ప్రజనేతె రాఘవుడు

నీవు వచ్చెద వనుచు నిలిచి జూచితిమమ్మ!
నీవేల వచ్చెదవు? నిదురలో మునిగితివి!
చూచినా రామకథ సురుచిరంబుగ నీకు
పూసగుచ్చిన యటుల పొలుపుగా దెలిపెదము

కలగాంచుచుంటివో కలికి ముద్దులగుమ్మ
కనిన కల యది యేమొ! కాంత! దెలుపవె వచ్చి!
జలకంబులాడగా జలజాక్షి బూజింప
యరుగుచుంటిమి సఖి! యలరి మే మందఱము!

ఎటుజూడలేదమ్మ! యీవింత నిదురనూ
చెలులంతో వచ్చితే చేటి నిను బిలువా!

# కలిసి పాడుదమమ్మ!

కలిసి పాడుదమమ్మ! కమనీయ గీతమును
విష్ణుపద గీతమును విమల రాగమునా!

చెలులంత మనతోని లలిత వాయిద్యముల
వంతపాడుచు నుండ వయ్యారముగ మనము!

కలిసి పాడుదమమ్మ! కమనీయ గీతములు
విష్ణుపద గీతమును విమల రాగమునా!

కలిసిపోదము చెలియ! కమనీయ మార్గమున
యమునా తరంగిణిని యమల జలకములాడి!
ఇసుక తిన్నెలపైని యింపుగా మాధవుని
పూలతో పూజించి పొలతి మ్రొక్కుదమమ్మ ॥కలిసి॥

ఆలయంబునకేగి యటుపైని కృష్ణునీ
లలిత గీతాలతో లాలిత్య మొప్పగా
తీయనీ కంఠాల తేనెలను నొలుకుచును
ఆడిపాడుద మమ్మ యచ్చరలకును బోలె ॥కలిసి॥

మార్గశీ యంతయును మాధవుని బూజింప
వ్రతనియమముల మనము వరుసగా పాలింప!
సకల శుభములు గలుగు చానరో వారలకు
మాధవుడు మది నిలిచి మధుర మురళిని పాడు!

కలిసి పాడుదమమ్మ! కమనీయ గీతమును!
విష్ణుపద గీతమును విమల రాగమునా!

# పలుమారు పిలిచినా

పలుమారు పిలిచినా పలుకవేమే చెలీ!
ఇంత నిద్దురబోవ యింతిరో దగునటే?

చెలులంత వచ్చిరే జలకంబులాడగా
నిను బిలుచుచుండిరే! నీరజాక్షీ రావె!

పలుమారు పిలిచినా పలుకవేమే చెలీ!
ఇంత నిద్దురబోవ యింతిరో! దగునటే!

కొమ్మరో యదిగదిగో గుడిగంట మ్రోగెనే
వేదమంత్రములతో విమలధ్వని వినిపించె!
బాలకులు తెచ్చిరే! పాలాలు బరియింప
ఇకనైన రావమ్మ యింటి తలుపులు దెఱచి! ॥పలుమారు॥

కమలములు వికసించె కలువలవె ముకుళించె
తుమ్మెదలు మూగినవి తోరణము గట్టుచును!
ఝుమ్మనెడి ధ్వనులతో దొలుకాడి కొలకులను
తామరలపై వ్రాలె తరుణి గను మల్లదిగో! ॥పలుమారు॥

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన
ఆ చిన్నికృష్ణునీ యలరి పూజలు సేయ
కోర్కెలన్నీ దీరు? కోమలాంగీ మనకు
జలజాక్షిరావె యిక జలకంబులాడగా!

పలుమారు పిలిచినా పలుకవేమే చెలీ!
ఇంత నిదురను బోవ యింతిరో తగునటే?

## రంగు రంగుల పూల!

రంగు రంగుల పూల రమ్యమగు సంధ్యలవె!
తూర్పుదిశ దోచెనే తొంగి చూడగదే!

అలస నిదురను మునిగి యలరారుచుంటివా?
కనుదెఱచి రావమ్మ! కమలాక్షు బూజింప!

రంగు రంగుల పూల రమ్యమగు సంధ్యలవె!
తూర్పుదెస దోచెనే తొంగి చూడగదే!

పంజరములలో జిలుక పలుకుచుండెను గనుము
పాయసాన్నములనూ పద్మాక్షి తెమ్మనుచు!
మధురాతి ఫలములను మధుర భక్ష్యంబులను
కలికి దెమ్మనుచనూ చిలుక బలుకుచునుండె! ॥రంగు॥

చిటి వ్రేలితో నెత్తె చిన్నికృష్ణుడు నాడు
గోవర్ధనంబునూ గోపకుల గాపాడె!
ఆబాల గోపాలు నచ్యుతుని మాధవుని
పూజింప రాగదే! ప్రొలతి జలకము లాడి! ॥రంగు॥

భక్తితో మార్గశిని రక్తివ్రతమును జేయ
మాధవుడు మనకిచ్చు మహనీయ సిరులనూ!
మనసు కోరిన పతిని మాధవుండిచ్చునే
కన్య లందఱి కోర్కె కరుణతో దీర్చునే!

రంగు రంగుల పూల రమ్యమగు నంధ్యలవె!
తూర్పుదెస దోచెనే తొంగిచూడుము లేచి!

# మాటాడ వేందుకే?

మాటాడ వెందుకే? మఱి మూగివా యేమి?
అచ్యుతుని బూజింప! యలస నిదురేలా?

మొద్దు నిదురను విడిచి మురిపెమున కనుదెఱచి
పంకజాక్షీ రావె! పరమపావను గొలువ!

మాటాడవెందుకే? మఱి మూగివా యేమి?
అచ్యుతుని బూజింప యలస నిదురేలా?

చక్రవాకము లవిగొ చనుదెంచి సరసునకు
ముకుళించినా కలువ మొనయందు నిలుచుచును
జారిపోవుచు నీట సఖియ రెక్కల నెగిరి
పద్మపత్రములపై ఐన్నుగా నిలిచినవి! ॥మాటాడ॥

ప్రహ్లాదు గాచినా ప్రభు వతడు గాదటే?
అల రక్కసుల జీల్చి యమరులను గాచె గద!
దీనులను గాపాడు దీనరక్షకుడమ్మ!
పంకజాక్షీ రావె! సంకటంబులు బాయ! ॥మాటాడ॥

అందాల భరిణ! ఓ అపురూప సుందరీ
పద్మనాభుని గొలువ పరతీ వే రావమ్మ!
విమల జలకములాడి విష్ణుపూజను జేసి
సకల శుభముల మనము సరసతను బొందగా!

మాటాడవెందుకే? మఱిమూగివా యేమి?
అచ్యుతుని బూజింప యలస నిదురేలా?

ప్రాభాత గీతములు పన్నుగా వినిపించె
చీకటుల తెరలవే చెదిరిపోయినవీ!

వేగుచుక్కడె గనుము వీనువీథి కొచ్చినది
పద్మములు గొలనులో పల్లవించెను గనుము!

ప్రాభాత గీతములు పన్నుగా వినిపించె
చీకటుల తెరలవే చెదిరిపోయినవీ!

చిత్రకారుడు తెరను చిత్రించి నట్లుగా
నవరంగులను గూర్చి నవభావములు దొలుకు
మేఘముల చాటునదె! మెఱయుచుండెను గనుము
సంజలవె నిలిచినవి సరస దివ్య ప్రభల ||ప్రాభాత||

అచ్యుతుని పూజింప యలస నిద్దుర యేల?
మార్గశీ స్నానమును మఱచిపోవుట దగున?
ఆలోక బాంధవుని యా విశ్వరూపునీ
కీర్తనలు పాడగా కీరవాణీ రమ్ము! ||ప్రాభాత||

ఆలసింపకు మింక యలరి నిద్దుర లేచి
రావమ్మ మాతోని రమ్య జలకములాడ!
ఆలయంబున కేగి హరిని పూజింతమే!
పరమ సుఖములు గలుగ భవబంధములు దొలగ!

ప్రాభాత గీతములు పన్నుగా వినిపించె
చీకటుల తెరలవే! చెదిరిపోయినవీ!

## రంగు రంగుల పక్షి !

రంగు రంగుల పక్షి! రమణీయమగు సంధ్య!
తూర్పుదెస ప్రాలినది! తొయ్యలీ! రావే!

రెక్కలను విప్పుకొని రెక్కలను దరుముచూ
రాత్రినంతను జేసె రమణి! వెలుగుల మయము!

రంగు రంగుల పక్షి! రమణీయ మగు సంధ్య!
తూర్పుదెస ప్రాలినది! తొయ్యలీ! రావే!

ఏనాడు గనలేము నిటుల నిదురను బోవ
ఈనాడు గంటిమే! యీవింత పోకడను!
కమనీయ గీతమున కన్యలను లేపుదువు
ఇంత నిద్దుర యెటుల కాంత! నిను బంధించె! ॥రంగురంగుల॥

అఖిల జీవులయందు నలరి యుండేవాని
ఆత్మలో నాత్మగా నలరి యుండేవాని!
దుఃఖముల దురితముల దూదిజేసేవాని
అచ్యుతుని బూజింప నాలస్య మెందుకే? ॥రంగురంగుల॥

మార్గశిరవ్రతమునూ మఱి మనము జేయగా
నిష్ట ఫలముల నిచ్చు కష్టముల దొలగించు
విష్ణు మన కిచ్చునే విమలమగు మార్గమును
కన్నెరావే వేగ కమనీయ గీతికను!

రంగు రంగుల పక్షి! రమణీయమగు సంధ్య!
తూర్పుదెస ప్రాలినది! తొయ్యలీ! రావే!

## పసుపు కుంకుమలతో !

రంగు రంగుల పక్షి! రమణీయమగు సంధ్య!
తూర్పుదెస ప్రాలినది! తొయ్యలీ! రావే!

వెక్కిలను విప్పుకొని రెక్కలను దరుముచూ
రాత్రినంతను జేసె రమణి! వెలుగుల మయము!

రంగు రంగుల పక్షి! రమణీయ మగు సంధ్య!
తూర్పుదెస ప్రాలినది! తొయ్యలీ! రావే!

ఏనాడు గనలేదు నిటుల నిదురను బోవ
ఈనాడు గంటిమే! యీవింత పోకడను!
కమనీయ గీతమున కన్యలను లేపుదువు
ఇంత నిద్దుర యెటుల కాంత! నిను బంధించె! ।రంగురంగుల।।

అఖిల జీవులయందు నణిరి యుండేవాని
ఆత్మలో నాత్మగా నలరి యుండేవాని!
దుఃఖముల దురితముల దూది జేసేవాని
అచ్యుతుని బూజింప నాలస్య మెందుకే? ।।రంగురంగుల।।

మార్గశిర్రవతమునూ మఱి మనము జేయగా
నిష్ట ఫలముల నిచ్చు కష్టముల దొలగించు
విష్ణు మన కిచ్చునే విమలమగు మార్గమును
కన్నెరావే వేగ కమనీయ గీతికను!

రంగు రంగుల పక్షి! రమణీయమగు సంధ్య!
తూర్పుదెస ప్రాలినది! తొయ్యనిలీ! రావే!

## చీకటుల తెర లవిగో !

చీకటుల తెరలవిగో! చెదిరి పోవుచు నుండె
అరుణ కాంతులు దూర్పు! నలరారు చుండే!

ఇంత నిద్దుర తగున? యింతిరో యీరీతి
మఱచిపోయితివేమొ! మాధవుని బూజింప?

చీకటుల తెరలవిగో! చెదిరి పోవుచునుండె
అరుణ కాంతులు తూర్పు నలరారుచుండే!

తెలవారకుండగను యల నదికి వే బోయి
జలకంబు లాడవలె చెలి తెలియదా నీకు?
పట్టు వస్త్రములతో పసుపు పారాణితో
నుదుట కుంకుమలతో నుతిసేయవలె హరిని! ॥చీకటుల॥

విమలమగు భక్తితో విష్ణుదేవుని సఖి!
చెలులందఱము గలిసి చేయవలె పూజలను
అలనాడు గోపికలు నాడిపాడినరీతి
మధురమగు గీతముల మనమంత బాడవలె! ॥చీకటుల॥

అటునుండి మనమంత యాలయంబున కేగి
అలదేవకీ సుతుని యాపరంధామునీ!
కనులార గాంచవలె కల్యాణధామునీ
విమలగీతములతో విష్ణు గీర్తింపవలె! ॥చికటుల॥

మార్గశీ మాసమున మఱి కన్య లందఱము
ముప్పదీ దినములును మురిపెముగ జేయవలె
భావిజీవితమంత పసిడి యగునని దలచి
వ్రతము బూనితిమి గదె! వన్నెలాడీ మనము! ॥చీకటుల॥

## తూర్పు తెలికాంతులను !

తూర్పు తెలికాంతులను దొరముగ తెలవారె
మధుర సంధ్యలు వెలిసె మాధవీ! లేవమ్మ!

విష్ణు పూజను సేయ విమల జలకములాడ
చెలులంత వచ్చిరే జేరరావే వేగ!

తూర్పు తెలికాంతులను దొరముగ తెలవారె
మధుర సంధ్యలు వెలిసె మాధవీ! లేవమ్మ!

మంజీర నాదాలు మధురముగ ధ్వనియింప
కంకణ ధ్వనులునూ కమనీయముగ మ్రోగ!
హరి నామస్మరణమును నాలపించుచు సఖి!
హంస నడకలతోని యలరిరావే వేగ! ॥తూర్పు॥

అల గోపికలగూడి యాడిపాడినవాని
ఆలమందలగాచి యలరేటి బాలునీ!
అల యశోదకు ముద్దు అందాల బాలకుని
ఆట పాటలతోని యలరి పూజింతమే! ॥తూర్పు॥

హరి! కృష్ణ! గోవింద! అచ్యుతా! యని చెలులు
మధుర గీతముల చెలి! మదికింపు గలుగగా!
బాడుచున్నారుగద! భవ్య రాగంబులను
నీ వాకిటను నిలిచి నిర్మలంబగు భక్తి!

తూర్పు తెలికాంతులను దొరముగ తెలవారె !
మధుర సంధ్యలు విరిసె మాధవీ! రావే!

రావమ్మ యికనైన రమణి తెలతెలవారె
రవిప్రభలు జిమ్మెనే రమణి తూర్పుననూ
పతి రవిని దర్శించ పద్మములు గొలనులో
విప్పారినవి గనుము విమల కాంతులతోని!
రావమ్మ యికనైన రమణి తెలతెలవారె!
రవిప్రభలు జిమ్మెనే రమణి తూర్పుననూ!

తెల్లనీకాంతులను తెలిమంచు పొదలలో
రవిప్రభలు జిందేనే రమణీయ కాంతులను!
చిగురుటాకుల దొలికె జిన్నారి ముత్యాలు
మంచు కన్నెలు దాల్చు మహనీయ మాలవలె! ॥రావమ్మ॥

ఎంత పిలిచినగూడ నింతయిన పలుకవూ!
తలుపు దెఱచీ వేగ దగ మమ్ము గూడవే!
మెల్లనీ గాలులను చల్లనీ మంచువుల
హరికీర్తనలుబాడి యలసి పోతిమి సఖి! ॥రావమ్మ॥

వీధిలో జనులంత వెలదిరో లేచిరే!
మా గీతికల వినుచు మము జుట్టు ముట్టిరే!
పట్టెమంచము నుండి పడతి నీ విటురాక!
వేధించుచుంటివే వెలది! నీ చెలులనూ!

రావమ్మ యికనైన రమణి తెలతెలవారె!
రవిప్రభలు జిమ్మెనే రమణి తూర్పుననూ!

## మురళి బాడుదు నంచు!

మురళి బాడుదు నంచు! మురిపాలు జిందితివి!
ఏదమ్మ నీ మురళి? యేది నీ పాటా?

ఆడి తప్పితివి గదె! యందాల బొమ్మరో!
బొల్లాయె నీ మాట పొలతి! వే రాగదే!

మురళి బాడుదు నంచు మురిపాలు జిందితివి
ఏదమ్మ నీ మురళి? యేది నీ పాటా?

అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన
యా మహావిష్ణువును వలరి పూజలసేయ!
ఈ ధనుర్మాసమున యీ మార్గశీర్షమున
వ్రతము బూనితిమిగదె! వన్నెలాడీ మనము! ॥మురళి॥

చూడవే! తరులన్ని సురుచిరంబగు భక్తి
సంతోష భాష్పములు దగ రాల్చుచుండెనే!
చిలుక గోరింకలును జేర్చి తమ మానసము
మౌనగీతముతోని మాధవుని దలచుచును ॥మురళి॥

పాడుచును రావమ్మ పరమేశు గీతికను!
చిన్నారి మల్లెలను జిలుజాజి పువ్వులను!
చిన్నికృష్ణుని పూజ సేయుదము మనమంత!
రమ్య జలకములాడ రాగదే చిన్నారి!

మురళి బాడుదు నంచు మురిపాలు జిందితివి!
ఏదమ్మ నీ మురళి? యేది నీ పాటా?

# కొండచాటున సంధ్య!

కొండచాటున సంధ్య తొంగి జూచెను గనుము
రంగు రంగుల తెరలు రమణి కనిపించెనే!

రమణిరో రావమ్మ! రమ్య గీతికలతో
కన్నెపిల్లల గూడి కదిలి జలకములాడ

కొండచాటున సంధ్య తొంగి జూచెను గనుము
రంగు రంగుల తెరలు రమణి కనిపించే! ॥కొండ॥

వ్రజభామలను గనుము వొయ్యారములు నొలుక
రంగవల్లుల దీర్చి రమ్యముగ వాకిళుల!
గుమ్మ గుమ్మన చల్ల కుండలను దఱచుచును
గవ్వముల మ్రోతలవె! కలికి వినరావటే? ॥కొండ॥

అచ్యుతా మాధవా యనుచు హరిదాసులును
హరికీర్తనలతోని యందాల కలశముల!
నది పుణ్య తీర్థముల నాతిరో దెచ్చుటను
కలికి జూతువుగాని కదిలి రావే చెలియ! ॥కొండ॥

హరిపూజకును సమయ మాయెనే చెలియరో!
గిరిధరుని గీటు దాటకు మమ్మ పూజకై
చలి పిడుగునకు వెఱచి సఖియ నిద్దురవోకు!
శ్రీధరుని బూజింప చెలియరో రావమ్మ!

కొండచాటున సంధ్య తొంగి జూచెను గనుము!
రంగు రంగుల తెరలు రమణి కనిపించెనే!

## మా చిన్ని దొరసాని

మా చిన్ని దొరసాని! మా మల్లె బూ దివె!
చెలియ రావే! వేగ జెన్ను బూజింపా!

పసుపు కుంకుమలతో బంగారు కాంతులను
తూర్పు సంధ్యలు దొలికె తోరణము గట్టుచును!

మా చిన్ని దొరసాని మా మల్లె బూదివె!
చెలియ రావే వేగ జెన్ను బూజింపా!

మార్గశీ వ్రతమునూ మనమంత కన్నెలము
అల గోపికలవోలె యలరుచును జేయగా!
చక్కనీ వరునికై చిక్కనీ సంపదల
మక్కువను హరిపూజ మగువ బూనితిమి గద! ॥మా చిన్ని॥

అల్ల వ్రేపల్లెగా పిల్ల! మన గ్రామమును
భావించితిమి గదే! భక్తి తోడుత మనము
వటపత్రశాయినీ వన్నెలా కృష్ణుగా
ముదముగా బూనితిమి ముద్దుగా నీ వ్రతము ॥మా చిన్ని॥

గుణవంతురాలివని ధనవంతు రాలివని
కూర్మితో నెన్నితిమి గుణవతీ నాయకిగ!
రావేమి చెలియరో రమ్య జలకము లాడ!
పద్మాక్షి బూజింప భవ్య సంపదలంద!

మా చిన్ని దొరసాని మా మల్లె బూదివె!
చెలియ రావే వేగ జెన్ను బూజింపా!

## గుమ్మ గుమ్మన బెరుగు!

గుమ్మ గుమ్మన బెరుగు గుదురుగా దఱచుచును
చల్ల జేయుచునున్న అమ్మలను గనుమా!

అమ్మా! ఏన్నా! యనుచు నట చిన్ని బాలకులు
నడుగు చుండిరి గనుము నందముగ చెయిజాచి!

గుమ్మ గుమ్మన బెరుగు గుదురుగా ధఱచుచును
చల్ల జేయుచునున్న అమ్మలను గనుమా!

ఇంత నిద్దుర దగున? యింతిరో నీవిటుల
కుంభకర్ణుని వద్ద కొనితెచ్చు కొంటివా?
నీ ద్వారమున నిలిచి నింగి ధ్వని వినిపింప
విలుచుచుంటిమి సఖీ! ప్రేమ మీరగ నిమ్ము ॥గుమ్మ॥

భూమి జాపగ జుట్టు భూరిబలు దానవుని
అలదేవతలు గోర యఖిల ప్రజ ప్రార్థింప!
క్రోడ రూపము దాల్చి కోరతో వధియించి
ఒక కోరపై నిలిపె వసుమతిని బరమాత్మ! ॥గుమ్మ॥

ఆపదల గాపాడి యాదుకొను స్వామిగద
పూజింప రావేల? బురుషార్థములు నంద!
సన్మంగళంబులను సఖియ మనకిచ్చునే
హరిపూజకును రమ్మ అలరి జలకములాడ!

గుమ్మ గుమ్మన బెరుగు గుదురుగా ధఱచుచును
చల్ల జేయుచునున్న అమ్మలను గనుమా!

## చల్లనీ గాలిలో

చల్లనీ గాలిలో మెల్లగా మల్లియలు
ఒక్కటొకటీ రాలె వరుసగా భువినీ!

మాలగా గూర్చితిని మాధవుని పూజకై
ఇకనైన రాగదే ఇందీవరాక్షిరో!

చల్లనీ గాలిలో మెల్లగా మల్లియలు
ఒక్కటొకటీ రాలె వరుసగా భువినీ!

ఒక్కొక్క పదముతో వయ్యార మొలుకగా
చిక్కనీ పాటనూ చక్కగా గూర్చితినీ!
పాట నేర్పెద నీకు ఐద్యాత్మికతో రావె
పాటపాడుదుగాని పరవశింపగ చెలులు! ॥చల్లనీ॥

కిన్నెరను మీటుతూ కీర్తనను పాడెదను
వంతపాడవె చెలీ వన్నెలొలుకంగనూ!
పద్మపత్రముపైని పడతి కొనగోటితో
వ్రాసియిచ్చెద నమ్మ వన్నెలా కృష్ణునకు! ॥చల్లనీ॥

చిరకాల స్నేహ మిది చేర్చుకొమ్మనుచునూ
కలకాల బంధమిది కలుపు కొమ్మనుచునూ!
ఆత్మార్పణం బనుచు నా బాలగోపాలు
పదములంటెద చెలీ! పరమ పురుషుని నేడు

చల్లనీ గాలిలో మెల్లగా మల్లియలు
ఒక్కటొకటీ రాలె వరుసగా భువినీ!

## పసుపు కుంకుమలతో

పసుపు కుంకుమలతో బల్లవించెను తూర్పు
హరి పూజ సేయుదము నలరి జలకములాడి

క్రొత్తగీతము అల్లి కూర్మి దెచ్చితిని సఖి
గొంతెత్తి బాడగా కోమలీ రాగదే!

పసుపు కుంకుమలతో పల్లవించెను తూర్పు
హరిపూజ సేయుదము నలరి జలకము లాడి!

మధురాక్షరములతో మాధుర్య పదములను
అందాల గీతిగా నలరించితిని చెలీ!
తీయనీ రాగాల తేనెలొలికేటటుల
గంధర్వ కన్యగా గానమును జేయగా! ॥పసుపు॥

ముత్యాల దండగా ముద్దుగా భావాలు ముందు
గుది గ్రుచ్చితిని చెలీ! కూర్మికై శికి యందు
అపరంభామునీ యాచిన్ని కృష్ణునీ
కీర్తింప మధురముగ కీరవాణీ రమ్మ! ॥పసుపు॥

గొంతెత్తి బాడగా కోమలీ నే గూడ
కిన్నెరను ప్రమోగించి కీర్తనలు బాడెదను
హంసవలె నటియించి యలమయూరికి వోలె
నాట్యాలు జేయగా రమణి వే రాగదే!

పసుపు కుంకుమలతో బల్లవించెను తూర్పు
హరిపూజ సేయుదము నలరి జలకము లాడి!

## తీయగా బాడుచును

తీయగా బాడుచును తేనె లొలికేదాన!
చిలుకవలె బలికేటి చిరునవ్వుదానా!

పట్టెమంచము విడిచి పడతి వే రాగదే
కట్టెదుమర నిలువవే కలికి పూదండతో

తీయగా బాడుచును తేనె లొలికేదాన
చిలుకవలె బలికేటి చిరునవ్వుదానా!

హరిని బూజింపగా నాలస్య మేలనే
జలకంబు లాడగా చాన! రావే వేగ!
ముద్దు గోపాలునీ మురిపెముగ బూజించి
మురళి నే బాడుదును ముద్దుగా గుడియందు! ॥తీయగా॥

అల గోపికలు నాడు ఆడి బాడిన రీతి
బృందావనమునందు అందాల గోపికలు!
ఆలపించిన గీతి యతివ! నే మురళిలో
ఆలయంబున నేడు నలరి బాడెదనమ్మ! ॥తీయగా॥

నిను కృష్ణుగా జేసి నే గోపకాంతగా
యాలపింతును చెలీ యా ప్రేమ గీతమును!
జన్మ జన్మల నాటి నాచిన్ని కోరికను
జెవియందు వినిపింతు జిఋనవ్వు దొలుకగా

తీయగా బాడుచును తేనె లొలికేదాన!
చిలుకవలె బలికేటి చిఋనవ్వుదానా!

## కలలు గనుచుంటివా?

కలలు గనుచుంటివా? కలువ కన్నులదాన!
మాట వినిపింపదా? మధురవాణీ నీకు?

వేళామెగద చెలీ! విమల సంధ్యలు దొలికె!
నిదుర లేచి రావె నీరజాక్షుని గొలువ!

కలలు గనుచుంటివా? కలువ కన్నులదాన
మాట వినిపింపదా? మధురవాణీ వినవె?

మార్గశీ మాసాన మాధవుని బూజింప
వ్రతము బూనితిమి గద వన్నెలాడీ మనము!
తెలవార వచ్చెనే! తొలిసంధ్య విరిసెనే
గగనాన కుంకుమల కాంతులవి విరిసెనే! ॥కలలు॥

కొంగలవి గగనాన రింగుమని యెగురుచును
సంక్రాంతి ముగ్గులను సఖియ వేయుచునుండె!
చల్లనీ మంచుతో సఖియ మేముంటిమే!
మంచు ముత్యాలతో మాతలలు తడిసినవి! ॥కలలు॥

పోవుచుంటిమి సఖీ! పొలతి నీ యిష్టమిక
రావమ్మ యికనైన రమణిరో కనుదెఱచి
విష్ణుపూజను జేసి విమల మంగళములను
నందగా రావమ్మ యతివ నిద్దుర మాని!

కలలు గనుచుంటివా? కలువ కన్నులదాన
మాట వినిపింపదా? మధురవాణీ వినవె!

## ముందు వచ్చితి మనుచ

ముందు వచ్చితిమంచు అందాల తరిణిరో!
కోపమా? తాపమా? కొమరప్ప మాపై?

ముసిముసీ నవ్వులను ముద్దుగుమ్మా రావె!
నీ చెలులమే గదే! నీకేల యీ యీసు!

ముందు వచ్చితి మంచు అందాల తరిణిరో
కోపమా? తాపమా? కొమరప్ప మాపై

అవును నీవును రోజు నలరి ముందుగ వచ్చి
మము లేపుచుంటివే మానినీ వేకువను
నేడు మే మొచ్చితిమి నెలత వంత మదేల?
కోపింపతే యిటుల కోమలీ చెలులమే! ॥ముందు॥

పూదోట జూడవే పుడమి యందాలన్ని
తనలోన నింపుకొని తన్మయము జెందెవే
అరవిరిసినా పూలు అందాల తరిణిరో
విమల హరి పూజకై వేచియున్నవి జూడు! ॥ముందు॥

తెలవారినది జూడు జెలియరో కనువిప్పి
వేగుచుక్కయుగూడ వెలవెలా బోయవే
అఖిలేశు బూజింప నాలస్యమేలనే?
తరుణి జలకములాడ దగ లేచి రాగదే!

ముందువచ్చితి మంచు అందాల తరిణిరో
కోపమా? తాపమా? కొమరొప్ప మాపై!

## నిండు పున్నమి నేడు!

నిండు పున్నమి నేడు పండువెన్నెల గురిసి
తెల్లనీ చంద్రుడును దేలె బడమటికి

కన్నె యిక రాగదే కమలాక్షు నర్చింప
తీయనీ పాటలను దీవెలను నొలుకుచును

నిండు పున్నమి నేడు పండువెన్నెల గురిసి
తెల్లనీ చంద్రుడును దేలె బడమటికి!

చెలులంత వచ్చిరే దేరి చూడవె యమ్మ
ఒక్కరొక్కరినిగా లెక్కింపవే చెలియ
పిలిచి పిలిచీ నిన్ను అలసిపోయిరి చెలులు
లలిత గీతాలతో లావణ్య యికరావె! ॥నిండు॥

యమునా తరంగిణిని యష్టపదులను బాడి
మార్గశి స్నానమును మంజులంబుగ జేసి
మధురభక్తిని మనము మాధవుని దలచుచును
విష్ణు పూజకు మనము వేగ బోవుదమమ్మ! ॥నిండు॥

సృష్టి స్థితి లయకర్త విష్ణువును బూజింప
సకల శుభములు గలుగు చానరో యిక లెమ్మ
మధుర గీతములతో మంగళములు బాడి
మనసులో గోరికను మాధవుకు దెలుపుదము!

నిండు పున్నమి నేడు పండువెన్నెల గురిపి
తెల్లనీ చంద్రుడును దేలె బడమటికి!

## చెలియరో రావమ్మ

చెలియరో రావమ్మ చిన్నికృష్ణుని మనము
మనసార వేడుదము మధుర గీతములా!

వేయి నామంబులను వేడుకను బాడుచును
ఆటలాడుద మమ్మ! అచ్చరలకును వోలె

చెలియరో రావమ్మ చిన్నికృష్ణుని మనము
మనసార వేడుదము మధుర గీతములా!

లలిత గీతములతో లాలిత్య మొప్పగా
కంఠమెత్తి నేను కమనీయ రాగమున
వేయి నామంబులను వేడుకను బాడుదును
నిర్మలంబగు భక్తి నీరాజనము లిడగ! ॥చెలియరో॥

వలయముగ దిరుగుచును వయ్యార మొలుకుచును
చెలులంత బాడుదురు సింగార మొలుకగా
అచ్యుతా మాధవా యఖిల లోకేశ్వరా
అనుచు బాడుదురమ్మ యపురూప నాట్యముల!

కిన్నెరను జేపట్టి కీరవాణికి వోలె
నే పాట బాడగా నిర్మలంబగు భక్తి
వేయి నామములతో వేడ్క నే బాడగా
కదిలివచ్చును సఖి కామితార్థప్రదుండు! ॥చెలియరో॥

రంగురంగుల పూలు రమణి తూర్పున విరిసె
ఆకాశ మల్లియలు సలరె రాలుచు నుండె
అందాల బొమ్మరో అలస నిద్దుర మాని
చరచరా రావమ్మ జలకంబు లాడగా!

## కలికి నిద్దుర లేచి!

కలికి నిద్దుర లేచి కదిలి రావమ్మ యిక
మాధవుని బూజింప మానసము విరియా!

కుక్కుట ధ్వనులదే కొసరి వినబడుచుండె
వాన కోయిలకూడ వరుస బాడుచునుండె!

కలికి నిద్దుడ లేచి కడలిరావమ్మ యిక
మాధవుని బూజింప మానసము విరియా

చందురుడు నస్త్రాద్రి సాంద్రకాంతులు వీడి
అస్తమించెను చెలియ అందాలు పోనాడి!
దీపకాంతులు గూడ తేజమును మాసినవి
తారకలు తరిగినవి తరుణి తమ మిలమిలలు!

హరివ్రతము మాని యిటు అలస నిదురను బోవ
తగునటే నీ విధము తరుణీ నిదురను బోవ!
అలనాడు ద్రౌపదికి యలరి వలువల నిచ్చి
మానమును గాపాడె మగువ మన కృష్ణుడే! ॥కలికి॥

దీనులను బ్రోచుటకు దివ్వెనూ బట్టుకొని
అలరి వెదికెడి వాడు అందాల కృష్ణుడే
వ్రతము సేయుదమమ్మ వయ్యారి రావమ్మ
ఫలములను నందుదుము బరగ హరి పూజచే

కలికి నిద్దురలేచి కదిలిరావమ్మ యిక
మాధవుని బూజింప మానసము విరియా!

జలకంబులాడగా చెలియ రావే వేగ
రాత్రి మసకలు దొలగె రమ్యసంధ్యలతో

మన్మథుడు వ్రాసినా మధుర చిత్రమువోలె
తూర్పుదెస వెలిసెనే తొయ్యలీ రంగులను!

జలకంబులాడగా చెలియ రావే వేగ
రాత్రి మసకలు దొలగె రమ్య సంధ్యలతో!

గొల్ల బొట్టియలంత కూర్మి నిద్దుర లేచి
గొబ్బియల జేయగా కొమరప్ప పూలకై
పరుగులిడుచున్నారు పళ్లెముల బట్టుకొని
ఇకనైన రాగదే యిందీవరాక్షిరో! ॥జలకంబు॥

పచ్చనీ చిలుకలవె బంగారు పన్నెలను
చెలుకు గడలను వ్రాలి చెన్నుగా నూపుచును
ఉయ్యాల లూగుచును నూసులాడుచు నుండె
తరుణీ యిక రాగదవె తాత్సార మది యేల? ॥జలకంబు॥

విశ్వమంతా వెలసె విమలమ్మగు కాంతులను
మసక చీకటులన్ని మాసిపోయినవి చెలి!
నీ చెలుల మందఱము నీవాకిటను గూడి
పిలుచుచున్నారమే ప్రేమ మీరగ నిన్ను!

జలకంబు లాడగా చెలియ రావే వేగ
రాత్రి మసకలు దొలగె రమ్య సంధ్యలతో!

# వికసించె కమలములు

వికసించె కమలములు విమలగాత్రీ రావె
ముకుళించె కలువలవె ముద్దుగుమ్మా రావె!

పున్నమీ చంద్రుడును వెన్నెలను విడనాడి
పడమటి గట్టునకు బయసమై పోయెనే!

వికసించె కమలములు విమలగాత్రీ రావె
ముకుళించె కలువలవె ముద్దుగుమ్మా రావె!

జన్మజన్మల నాటి విన్నపము వినిపించి
చిన్నికృష్ణుని పూజ చెన్నుగా జేయుదము!
ఆల గోపికలమనుచు నాలపింతము చెలియ
లలిత గీతాలతో లావణ్యమొలుకగా! ॥వికసించె॥

నందునికుమారునీ నవనీత చోరునీ
అల యశోదమ్మ యా యందాలబాలునీ!
విరిసినా చేమంతి విరులతో బూజించి
కమ్మనీ వరములను నిమ్మనీ యడుగుదము! ॥వికసించె॥

మర్త్యలో నాపతుము! మాధవుని యీ వ్రతము!
చెలులంత నవ్వెదరు! చెలియరో నిను జూచి!
ఆపరంధాముని యా విశ్వవ్యాపకుని
మనసార పూజించి మగువ! సిరు లందుదము!

వికసించె కమలములు విమలగాత్రీ రావె!
ముకుళించె కలువలవె ముద్దుగుమ్మా రావె!

## ఆలస్యమేలనే ?

ఆలస్యమేలనే? యందాల బొమ్మరో !
అఖిలేశు భగవంతు హరిని పూజింపగా!

సన్నని తెరలతో జాబిల్లి రేకలుగ
నెమ్మదిగ ప్రవహించు నీట నీరాడుదము!

ఆలస్యమేలనే? యందాల బొమ్మరో!
అఖిలేశు భగవంతు హరిని పూజింపగా!

గుడి తలుపులను దెఱచి గూర్మి శుభదనాముల
హరిదాసు లదె గనుము! నలరి తంబుర దాల్చి!
దివ్యకీర్తనలతో దిశలన్ని వ్యాపింప
బాడుచున్నా రదిగొ! పడతి యిక రావమ్మ! ॥ఆలస్య॥

తెలితారకల గనుము! దీరుగా నిశియంత
చందురునితో గూడి సరసముగ బయనించి!
సంధ్యకాంతులు తూర్పు సరసతను విరియగా
మాయమగుచుండెనే మర్మముగ గగనమున! ॥ఆలస్య॥

పరమపావనుడైన పరమేశు శ్రీహరిని
పూజింపగా మనము బూనితిమి వ్రతముగద!
ఆలస్య మేలనే? యమ్మరో! తెలవారె!
నీదు వాకిట మేము నిలిచితిమి హరిణాక్షి!

ఆలస్యమేలనే యందాల బొమ్మరో!
అఖిలేశు భగవంతు హరిని బూజింపగా!

# చిలుక గోరింకలా!

చిలుక గోరింకలా చిన్నారి పలుకులను
వినరావటే చెలియ! వీనులకు విందుగా!

రామ!, రామా! యనుచు రమ్యమగు ధ్వనులతో
నిను బిలుచు చుండెనే! నిదుర లెమ్మనుచునూ!

చిలుక గోరింకలా చిన్నారి పలుకులను
వినరావటే చెలియ! వీనులకు విందుగా!

పంజరములో జిలుక బడతి! నిను బిలుచుచును
హరి పూజకై సమయ మాయెనని దెలుపుచును
పాయసము దెమ్మనుచు బలుమారు దెలుపుచును
హారతికి వేళాయె! యనుచు బలుకుచు నుండె! ॥చిలుక॥

గూటిలో గోరింక కూర్మి నీపేరుతో
'మాధవి!' యనుచునూ మర్మముగ బిలుచుచును
స్నానమాడగ లెమ్ము! సఖియలదె వచ్చిరని
పలికేటి పలుకులును బరగ వినరావటే? ॥చిలుక॥

ఎంత బిలిచిన గాని యింతయిన బలుకవూ!
ఇంతి పీ సఖియలము! యిట వాకిటను నిలిచి!
మంచు తుంపురులతో మా తలలు దడిసినవి
జలకంబులాడగా జలజాక్షి! రాగదే

చిలుక గోరింకలా చిన్నారి పలుకులను
వినరావటే చెలియ! వీనులకు విందుగా!

## చెలియరో! తెలవారె!

చెలియరో! తెలవారె! సిందూరములు విరిసె!
మసక చీకటులన్ని మాయమైపోయినవి!
హరి పాద పద్మముల నాత్మలో దలచుచును
తలవాకిలిని దెఱచి తరుణి! యిక రావే! ॥చెలియరో॥

పూలన్ని వికసించె పొలతి మన పెరటిలో!
ఝుమ్మనుచు దుమ్మెదలు తోరణము కట్టెనే!
గువ్వలవె కొమ్మపై కువకువలు జేయుచును
మేతకై పయనింప మెసలుచుండెను గనుము!

ఈ మధుర సంధ్యలో నింపుగా దామరలు
వికసించు చుండెనే విమల గంధములతో!
చిన్నారి కలువయును చిఱునవ్వు చాలించి
తలవాల్చినది గనుము! తరుణి! విరహిణి వోలె ॥చెలియరో॥

సకల జీవులయందు దగనుండు విష్ణుని
ఆ వాసుదేవునీ, యా జగద్రక్షకుని!
ఈ మార్గశిర యందు నింపుగా బూజింప
స్నానమాడగ రావె! సఖియ నిదురనుతేచి!

చెలియరో! తెలవారె సిందూరములు విరిసె
మసక చీకటులన్ని మాయమై పోయినవి!

# అమ్మ శ్రీ గోదాదేవి
# పూర్వాపర వృత్తాంతములు

(చెలి గోదాదేవిని స్తుతించి, తాను కనిన కలను వివరించుట)

తులసీ వనమునందు వెలసిల్లి నావమ్మ
ఆల సీత యజ్ఞ వాటిక జనన మొందినటు!
విష్ణు చిత్తుని యొడిని విమలముగ పెరిగితివి
చిత్తమున హరిభక్తి చిందులాడుచు నుండ! ॥తులసీ॥

శ్రీలక్ష్మి యంశమున చెలియ జన్మించితివి
ఆత్మ సమర్పించితివి యల విష్ణుదేవునకు!
శ్రీ సీత యని నిన్ను జెన్నుగా పిలిచెదరు
ఎంత ప్రేమో నీకు కాంత కృష్ణునిపైని! ॥తులసీ॥

పతిగ భావించెదవు పద్మనాభుని నీవు
పతినంచు దలచెదవు సారసాక్షుని మదిని!
మధుర గీతాలతో మాధవుని బాడెదవు
తంబురను మీటుచును నంబుజాక్షీ నీవు! ॥తులసీ॥

ప్రహ్లాదునివలె నీవు పతితపావను నెపుడు
మనసు నందుంచుకొని మదిపొంగి పోవుదువు!
ఆ గోపికలవలె యాడుదువు పాడుదువు
పూవులను చల్లెదవు కమలాక్షు హరిపైని! ॥తులసీ॥

మము భక్తి ముంపగా మము దరింపగజేయ
మార్గళి వ్రతమునూ మధురముగ బూనితివి!
వచ్చుచున్నానిదే వారి జాతుని గీతి!
వైశికీరాగమున కలికి పాడుచు నేను! ॥తులసీ॥



పూర్వాపర

## అంకమున బెంచె నిను!

అంకమున బెంచె నిను నల పెరియ యాళ్వారు
జనక రాజేంద్రుండు జానకిని బెంచినటు!
నిను బెంచె చెలియరో! నిర్మలంబగు ప్రీతి
విష్ణు గీతంబులను వినిపించుచును నీకు! ॥అంక॥

అవతారములనన్ని యతివ! వినిపించెనే
హరికీర్తనల నేర్పి యాలపింపగ జేసె!
భాగవత ధర్మముల బాగుగా బోధించి
గోపకాంతల భక్తి కార్మితో దెలిపెనే! ॥అంక॥

మధురభక్తిని గలుగు మాధుర్యమును దెలిపి
సంగీత రాగముల సరసత్వముల దెలిపె!
మధుర భక్తిని దెలిపి మాధవుని బొందగా
వెలుగు జూపించెనే వేగముగ హరినంద! ॥అంక॥

అందునేగద నీవు నల లక్ష్మి వైతివీ!
నీళ సుందరివోలె నిఖిల లోకేశ్వరివి!
ఆత్మనర్పించెదవు నా పరంధామునికి
యుగయుగంబుల దాక నిను స్మరింతురు సఖియ! ॥అంక॥

వచ్చుచున్నా నిదే వడివడిగ నిను జేర
క్షణమాగవే చెలియ! సరస స్నేహంబునను!
తంబురను మీటెదను అంబ నువు బాడగా
ఆలయంబున హరియు నానంద మొందగా!

## వటపత్ర శాయినే

వటపత్ర శాయినే వలపించితివి సఖియ
నీ ప్రేమయెట్టిదో నీ భక్తి యెట్టిదో!
దాల్చినా వనమాల దగ తాను తెమ్మనెను!
దాల్చె తన హృదయమున దగ నిండు ప్రేమతో! ॥వటపత్ర॥

పెరటిలో తులసితో పెరియ స్వాములవారు
పూమాల గూర్చునా ప్రేమతో హరికిచ్చు!
వటపత్ర శాయి యా వెన్నెలా పూదండ
ధరియించు నిత్యమును దగ సంతసము నొందు ॥వటపత్ర॥

చేర్చినా మాల్యమును చెలియరో దీసికొని
కంఠమున ధరియించి కలకలా నవ్వుచును!
అద్దమున జూచెదవు అతివ నీ యందమును
హరికి నే దగుదునా దగనేమొ యనుకొనుచు! ॥వటపత్ర॥

దీర్ఘ కేశము జూచి దివ్య హారమునందు
తండ్రి ప్రశ్నింపగా దగ నిజము దెలిపితివి!
దాల్చినా దండనే దగ నిచ్చుచుంటినని
ఎంతపాపమొ యుంచు ఇంతి! కోపించె నిను! ॥వటపత్ర॥

నూత్న హారము గూర్చి మతిజేసి స్వామికిని
అర్పింప స్వామియును నలరి యిటు బలికెనట!
నీ హాతు దాల్చినా నిర్మలంబగు మాల
ప్రీతి నా కనుచు హరి ప్రియమూర బలికెనట!



పూర్వాపర

## విష్ణుచిత్తుని బోధ

విష్ణుచిత్తుని బోధ వికసించి చెలియరో
మాలతీలతగ నీమది యల్లుకొనెనూ!
తంబురను జేబట్టి యంబ హరి గీతముల
బాడుకొందువు జెలుల బాడించెదవు చెలీ! ॥విష్ణు॥

హరికథలు దినమెల్ల హరికీర్తనల తోని
హరిగుణంబులు బాడి యలరేవు చెలియరో!
నాట్యంబు లాడెదవు నవనీతు దలచుచును
గోపకాంతకు వోలె! కూర్మి రాధకు వోలె! ॥విష్ణు॥

ఆత్మ సర్పించితివి యా దేవదేవునికి
సతినంచు బలికెదవు చక్కనీ కృష్ణునకు!
పతియంచు బలికెదవు బరమాత్మ గోవిందు
భక్తిగీతము బాడి బరవశము నందుదువు! ॥విష్ణు॥

ఆత్మ నాథుని గాగ యా గోపబాలునీ
దివ్యానుభావముల దీప్తితో గాంచెదవు!
నవ మార్గముల భక్తి నారాయణుని గొలిచి
మధుర భక్తిని గొలువ మది నిశ్చయించితివి! ॥విష్ణు॥

నీ వనుసరించినా నిర్మలంబగు భక్తి
మగువ మాకందఱకు మార్గదర్శక మమ్మ!
అతి సులభ మీ మార్గ మానంద దాయకము
కలగింటి దెలిపెదను కమలాయ తాక్షిరో! ॥విష్ణు॥

# కలగంటి నోయమ్మ!

కలగంటినోయమ్మ! కమ్మనీ యొక కలను
వినవమ్మ మాయమ్మ విమలమగు కలనూ
దీపమై తేజముగ యాదివ్య తేజమున
ఐక్యమై పోయితివి యా దివ్యమూర్తిలో ॥కలగంటి॥

తండ్రితో పోయితివి దగవిష్ణు భక్తితో
శ్రీరంగ క్షేత్రమును శ్రీకరంబుగ నీవు!
కావేరి తీర్థమున కలికి జలకములాడి
హరియందు జ్యోతిగా నైక్యమై పోయితివి! ॥కలగంటి॥

ఆత్మేశ్వరుగ దలచి యాశౌరి గోవిందు
అంజలిని ఘటియించి యాత్మార్పణం బనుచు
పలుకగా వెలి నీవు జేరదీసెను హరియు
జ్యోతిలో జ్యోతిగా జతజేసికొనె సఖియ! ॥కలగంటి॥

యుగ యుగంబులదాక జగ జగంబులవఱకు
నీ భక్తి నిలుచునే నీ భక్తి రాజిల్లు
నీ భక్తి మార్గమున నిలిచి జయనించెదరు
సూర్యచంద్రులు మింట జరియించునందాక! ॥కలగంటి॥

పడతి మనముపోవుదము పద్మనాభుని గొలువ
జలజాక్షుకుండమును జలకంబులాడగా
ఆవిష్ణు పరమాత్మ నా పరంధామునీ!
ఆడుదము! పాడుదము! నలరి పూజలుజేసి! ॥కలగంటి॥



## నా కోర్కె

ఈ ద్వీప కల్పమున యీ భారతావనిని
జన్మింప జేయుమా! సకలలోకేశా!

ఈ మధుర గీతాల నింపుగా బాడుమను
తరియింతు నొకనాడు తాపసుల మార్గాన

ఈ ద్వీప కల్పమున యీ భారతావనిని
జన్మింప జేయుమా! సకలలోకేశా!

రామకృష్ణులు పుట్టి రంజిలిన భూమియిది
ఆదర్శ జీవులుగ యవతరించిన ధరణి!
దుష్ట సంహారమును శిష్ట రక్షణ జేసి
సాధు మార్గము దెలిపి చరియించినా భూమి!

సమత మమతా ప్రేమ సామాన్యులకు దెలిపి
వెలుగుబాటును జూపు వేదాంత భూమియిది!
సత్య శివ సుందరము సర్వత్ర వెలసినా
చైతన్య భూమియిది జాగృతికి దీపికిది!

ముక్తి మార్గము జూపు మునులు పుట్టిన ధాత్రి!
కళలన్ని తొలికినా కల్యాణ భూమి యిది!
నను మరల బుట్టింపు నవగీత రాగముల
ఈ పుణ్య వసుమతిని యింపుగా కీర్తింప!

ఈ ద్వీప కల్పమున యీ భారతావనిని
జనియింప జేయుమా! సకలలోకేశా!

—: :—

# తప్పొప్పుల పట్టిక

| పుట నెం. | తప్పు | ఒప్పు |
|---|---|---|
| 17 | మురళి | మార్గళి |
| 17 | లలలారు | లలరారు |
| 20 | జీవనధార | జీవనాధార |
| 31 | చమదెంచు | చనుదెంచు |
| 34 | గథలాడ | గదలాడ |
| 37 | నవపుష్పధారణీ | నవపుష్పధారిణీ |
| 38 | నిర్మలోధకములకు | నిర్మలోదకములకు |
| 38 | జీవేశం | జీవేశ! |
| 43 | తిమ్మని | లిమ్మని |
| 62 | త్మెము | తెమ్ము |
| 64 | అరదోసినవమ్మ | అరబోసినదమ్మ |
| 64 | ప్రకతి | ప్రకృతి |
| 67 | నిన్నె | నిను |
| 68 | స్నానమారుట | స్నానమాడుట |
| 69 | లలరు | నలరు |
| 69 | తడుణిరో | తరుణిరో |
| 82 | తొయలి | తొయ్యలి |

